ప్రజా రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No:/2023/87888

**పాత్రికేయులు కావలెను**

తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న ప్రజా రిపబ్లిక్ తెలుగు దినపత్రికలో తెలుగు రాష్ట్రాలలో బ్యూరోలు, జిల్లా స్టాపర్లు, నియోజకవర్గ మరియు మండల స్థాయి పాత్రికేయులు కావలెను.

ఆసక్తి గలవారు సంప్రదించండి
9948814188 9985876888

Published From Nandyal : Cerculated in Nandyal,Kurnool,Kadapa,tirupathi,Prakasam, Krishna,Guntur,Nellore and All Distircts

సంపుటి - 03 సంచిక -39 పేజీలు - 8 వెల - 03/- సోమవారం 25 మే 2026

# ‘సాగు’కు స్మార్ట్ మీటర్లు ఉండవు

**స్మార్ట్ మీటర్లపై ఒప్పందాలు బీఆర్ఎస్ హయాంలోనే..**
**స్మార్ట్ మీటర్లకయ్యే ఖర్చు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలదే**
**2017లో కేంద్రంతో ఎంవోయూ**
**2024లోనే అసెంబ్లీలో చెప్పిన సీఎం ప్రభుత్వ వర్గాల వెల్లడి**



**హైదరాబాద్, మే 24(రిపబ్లిక్ న్యూస్)**
రాష్ట్రంలో స్మార్ట్ మీటర్ల అంశం మరోసారి రాజకీయ దుమారం రేపుతున్న క్రమంలో.. అసలు ఈ పథకానికి సంబంధించి బీఆర్ఎస్ పాలనలోనే కేంద్రంతో ఒప్పందాలు కుదిరాయని ప్రభుత్వ వర్గాలు స్పష్టం చేస్తున్నాయి. 2017 జనవరి 4న కేంద్ర విద్యుత్ మంత్రిత్వ శాఖ, తెలంగాణ ప్రభుత్వం, రాష్ట్ర డిస్కంల మధ్య త్రైపాక్షిక ఒప్పందం కుదిరిందని గుర్తుచేశాయి. అలాగే.. 2021లో కేంద్రం ఆర్డీఎవీసఎస్ పథకాన్ని అధికారికంగా అమల్లోకి తీసుకొచ్చిందని, దేశవ్యాప్తంగా చాలా రాష్ట్రాలు ఇందులో భాగస్వామ్యం అయ్యాయని పేర్కొన్నాయి. **మిగతా 2లో...**

# మొక్కజొన్న కొనుగోలుకు రూ.1,800 కోట్లు

**జొన్న, మొక్కజొన్న రైతులకు గుడ్ న్యూస్ చెప్పిన తెలంగాణ ప్రభుత్వం**
**జొన్న, మొక్కజొన్న పంటల కొనుగోళ్లకు నిధులు కేటాయించిన రేవంత్ ప్రభుత్వం**
**రైతులను కాపాడాలని సీఎం రేవంత్ ఈ నిర్ణయం తీసుకున్నారన్న తుమ్మల**
**పంటల సేకరణకు తక్షణమే ఏర్పాట్లు పూర్తి చేయాలని అధికారులకు ఆదేశం**



2లో.



# హర్మూజ్ జలసంధి తెరుస్తాం.. ఆంక్షలు ఎత్తివేయండి

## : అమెరికాతో ఇరాన్ డీల్?

2లో.

**అమెరికా, ఇరాన్ మధ్య 60 రోజుల కాల్పుల విరమణ ఒప్పందానికి చర్చలు**
**హర్మూజ్ జలసంధిని తిరిగి తెరిచేందుకు ఇరాన్ సుముఖత**
**ఇరాన్ చమురు అమ్మకాలపై ఆంక్షల ఎత్తివేతకు అమెరికా అంగీకారం**
**అణు కార్యక్రమంపై ఇరు దేశాల మధ్య కొనసాగుతున్న భిన్నాభిప్రాయాలు**
**ఒప్పందంపై త్వరలోనే శుభవార్త ఉండొచ్చన్న అమెరికా విదేశాంగ మంత్రి**



# పాక్‌లో రైలుపై ఆత్మాహుతి దాడి..

**24 మంది మృతి, -100 మందికి గాయాలు**

**కరాచీ : మే 24(రిపబ్లిక్ న్యూస్)**
పాకిస్తాన్ లో (బలూచిస్తాన్) ఆదివారం సైనికులతో వెళుతున్న ఒక రైలుపై జరిగిన ఉగ్రదాడిలో 24 మంది మృతి చెందారు, మరో 100 మంది గాయపడ్డారు. రాజధాని క్వెట్టాలోని చమన్ ఫాటక్ రైల్వే స్టేషన్ సమీపంలో ఉదయం 8:00 గంటల సమయంలో ఈ దాడి జరిగింది. పేలుడు పదార్థాలతో నిండిన ఒక వాహనం**మిగతా 2లో...**

# కూటమి ప్రభుత్వంలో కళలకు పూర్వవైభవం

**- త్వరలో నందిఅవార్డులు, నాటకోత్సవాలపునరుద్ధరణ - రాష్ట్రంలో షూటింగ్‌లొకేషన్స్కు కొదువలేదు**
**- సినిమాటోగ్రఫీ మంత్రి దుర్గేష్‌పిలుపు - కొలువుదీరినఏపీఎస్ఎఫ్ఎటీవీటీడీసీ కార్యవర్గం**
**-చైర్మన్ పి. భరత్ భూషణ్‌ప్రమాణ స్వీకారం**

**అమరావతి, మే 24(రిపబ్లిక్ న్యూస్)**
చలనచిత్రరంగంలో రాష్ట్రానికి మళ్లీ పూర్వవైభవంతీసుకురావడమే ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్రసినిమాటోగ్రఫీ, సాంస్కృతిక వ్యవహారాలు,పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్‌అన్నారు. రాష్ట్రంలో సినిమా షూటింగ్‌లొకేషన్లకు కొదవలేదని, అయితే స్టూడియోలు, డబ్బింగ్ థియేటర్లు, రికార్డింగ్‌థియేటర్లు వంటి మౌలిక సదుపాయాలను నిర్మించడానికి నిర్మాతలు, సినీ పెద్దలు ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు. విజయవాడ ఎన్టీఆర్ పరిపాలనా భవనంలోని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర చలనచిత్ర, టెలివిజన్,నాటకరంగ అభివృద్ధి సంస్థ నూతన**మిగతా 2లో...**





# ‘సన్’ డే

**- సీజన్‌లో అత్యధికంగా 48.3 డిగ్రీలు**
**మరో 3 రోజులు అధిక ఉష్ణోగ్రతలు**



**అమరావతి : మే 24(రిపబ్లిక్ న్యూస్)**
రాష్ట్రంలో దశాబ్ద కాలం కిందట 2015లో 50 డిగ్రీల వరకూ ఉష్ణోగ్రత నమోదవగా, మళ్లీ అంతే స్థాయిలో ఉష్ణోగ్రతలు ఈ వేసవిలో నమోదవుతుండటంతో ప్రజలు వేసవి తీవ్రతకు అల్లాడిపోతున్నారు. ఈ సీజన్‌లో అత్యధిక ఉష్ణోగ్రత 48.3 డిగ్రీలు ఆదివారం నమోదైంది. **మిగతా 2లో...**

# మోటార్లకు మీటర్లు కుట్రే

**ఉచిత విద్యుత్ రద్దుకే వ్యవసాయ మోటార్లకు మీటర్లు..**
**కాంగ్రెస్ సర్కారుపై కేటీఆర్ ఫైర్**
**వ్యవసాయ మోటార్లకు మీటర్లు బిగించడం కుట్రేనన్న కేటీఆర్**
**ఉచిత విద్యుత్ పథకాన్ని రద్దు చేయడానికే ఈ నిర్ణయమని ఆరోపణ**
**మూడు నెలల్లో రాష్ట్రవ్యాప్తంగా ప్రీపెయిడ్ మీటర్లు పెడతారని వ్యాఖ్య**
**గతంలో కేసీఆర్ ఒప్పుకోని పనిని కాంగ్రెస్ చేస్తోందని విమర్శ**



**హైదరాబాద్, మే 24(రిపబ్లిక్ న్యూస్)**
తెలంగాణలో రైతులకు అందిస్తున్న ఉచిత విద్యుత్ పథకాన్ని రద్దు చేయాలనే ఏకైక ఉద్దేశంతోనే కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవసాయ మోటార్లకు మీటర్లు బిగిస్తోందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర ఆరోపణలు చేశారు. ప్రీపెయిడ్ మీటర్ల పేరుతో విద్యుత్ రంగాన్ని ప్రైవేటు సంస్థలకు అప్పగించేందుకు కుట్ర పన్నుతోందని ఆయన విమర్శించారు. ఆదివారం బీఆర్ఎస్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో కేటీఆర్ మాట్లాడారు. శనివారం జరిగిన కేబినెట్ **మిగతా 2లో...**



# ‘ఎబోలా’పై అప్రమత్తం

2లో.

**విమానాశ్రయాల్లో ప్రత్యేక నిఘా**
**ఆఫ్రికా దేశాల్లో వేగంగా పెరుగుతున్న ఎబోలా కేసులు**
**అక్కడి నుంచి వచ్చే ప్రయాణికులకు విమానాశ్రయాల్లోనే వైద్య పరీక్షలు నిర్వహించాలని నిర్ణయించిన ప్రభుత్వం**
**ఇతర రాష్ట్రాల నుంచి వచ్చే రోడ్డు మార్గాలపై కూడా నిఘా**

# విద్యార్థి మిత్ర రద్దు కాలేదు

**ఇది జగన్ రెడ్డి వంకర బుద్ధికి నిదర్శనం: నారా లోకేష్**
**విద్యార్థి మిత్ర కిట్ల పంపిణీ రద్దు కాలేదని ప్రభుత్వం స్పష్టీకరణ**
**పశ్చిమాసియా యుద్ధం కారణంగా నెలరోజులు ఆలస్యం**
**పాఠశాలలు తెరిచేనాటికి పాఠ్యపుస్తకాలు, నోట్‌బుక్స్ పంపిణీ**
**యూనిఫాం, బూట్లు, బ్యాగ్‌ల సరఫరాకు కొంత సమయం**
**వైసీపీ తప్పుడు ప్రచారం చేస్తోందన్న మంత్రి నారా లోకేష్**



**అమరావతి : మే 24(రిపబ్లిక్ న్యూస్)**
ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యార్థి మిత్ర కిట్లను పూర్తిగా నిలిపివేసిందంటూ సోషల్ మీడియాలో జరుగుతున్న ప్రచారాన్ని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ తీవ్రంగా ఖండించారు. ఈ ప్రచారం వందశాతం అవాస్తవమని, కిట్ల పంపిణీని ఆపే ఉద్దేశం ప్రభుత్వానికి లేదని ఆయన స్పష్టం చేశారు. కేవలం కొన్ని అంతర్జాతీయ కారణాల వల్ల కిట్ల సరఫరాలో సుమారు నెల రోజుల జాప్యం జరుగుతోందని తెలిపారు. **మిగతా 2లో...**

ప్రజా రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No:/2023/87888



# ‘సన్’ డే

**మొదటిపేజీ తరువాయి**

గత వారంలో అత్యధికంగా 48.1 డిగ్రీలు నమోదు కాగా, ఆదివారం 48.3 డిగ్రీలకు చేరింది. తూర్పుగోదావరి జిల్లా చిట్యాలలో ఈ గరిష్ట ఉష్ణోగ్రత నమోదవగా, పల్నాడు జిల్లా పిడుగురాళ్ల, తూర్పు గోదావరి జిల్లా తణుకులో 48.1 డిగ్రీల చొప్పున ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. రాష్ట్రంలో13 జిల్లాల్లో 45 డిగ్రీలకు పైగా, 17 జిల్లాల పరిధిలోని 174 మండలాల్లో 44 డిగ్రీలకు పైగా ఉష్ణోగ్రతలు రికార్డయ్యాయని అధికారులు వెల్లడించారు. ముఖ్యంగా ఏలూరు 23 మండలాలు, తూర్పుగోదావరి 21, పశ్చిమగోదావరి 17, కృష్ణా 16, బాపట్ల 15, ఎన్‌టిఆర్ 14, పల్నాడు 13, కోనసీమ 12, కాకినాడ 11 మండలాల్లో ఎండ ఉధృతి అధికంగా ఉన్నట్లు వెల్లడించారు. ఈ ఉష్ణోగ్రతల తీవ్రతతో రాష్ట్రం నిప్పుల కుంపటిలా మారింది. దీంతో ప్రజలు ఇళ్ల నుంచి బయటకు వెళ్లేందుకు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఉష్ణోగ్రతల తీవ్రత కారణంగా వడదెబ్బతో మరణాలు నమోదవుతున్నాయి. సాయంత్రం 6 గంటలకు కూడా వడగాడ్పులు వీస్తుండటంతో ప్రజలు ఉక్కపోత, వేడి, ఇబ్బందికర వాతావరణాన్ని ఎదుర్కొంటున్నారు. అధిక సంఖ్యలో ఎసిల వినియోగం వల్ల విద్యుత్ డిమాండ్ అత్యధిక స్థాయికి చేరింది.

**నేటి నుంచి రోహిణీ కార్తె**

వేసవి కాలానికి కీలకమైన రోహిణీ కార్తె ఈ నెల 25 నుంచి ప్రారంభం కావ డంతో ఎండల తీవ్రత మరింత పెరిగే అవకాశం ఉంటుందని అందరూ భావిస్తు న్నారు. రోహిణీ కార్తెలో రోళ్లు పగిలే ఎండలు నమోదవుతాయని నానుడి ప్రచా రంలో ఉంది. ఈ కార్తె ఈ నెల 25 నుంచి వచ్చే నెల 8వ తేదీ వరకూ కొనసాగు తుంది. ఈ కార్తెలో మొదటి 5 రోజులు ఉష్ణోగ్రతల ప్రభావం ఎక్కువగా ఉంటుం దని అంచనా వేస్తున్నారు. మరోవైపు విపత్తుల నిర్వహణ సంస్థ సోమవారం నుంచి 3 రోజుల పాటు ఉష్ణోగ్రతల తీవ్రత కొనసాగుతుందని తెలిపింది.

**నేడు, రేపు తీవ్ర వడగాడ్పులు**

రాష్ట్రంలో సోమవారం నాడు 29 మండలాల్లో తీవ్ర వడగాడ్పులు,166 మండలాల్లో వడగాడ్పులు, మంగళవారం నాడు 50 మండలాల్లో తీవ్ర వడగాడ్పులు, 205 మండలాల్లో వడగాడ్పులు ప్రభావం చూపే అవకాశం ఉందని విపత్తుల నిర్వహణ సంస్థ వెల్లడించింది.

**అక్కడక్కడ వర్షాలు**

ఒడిశా నుంచి ఉత్తరాంధ్ర వరకు ద్రోణి విస్తరించి ఉందని, దీని ప్రభావంతో మార్కాపురం, ప్రకాశం, కర్నూలు, నంద్యాల, అనంతపురం, చిత్తూరు జిల్లాల్లో అక్కడక్కడ పిడుగులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు, మన్యం, అల్లూరి, పోలవరం, అనకాపల్లి, శ్రీసత్యసాయి, కడప, అన్నమయ్య, తిరుపతి జిల్లాల్లో చెదురుమదురుగా పిడుగులతో కూడిన తేలికపాటి వర్షాలు పడే అవకాశం ఉందని పేర్కొంది.

# ‘ఎబోలా’పై అప్రమత్తం

## విమానాశ్రయాల్లో ప్రత్యేక నిఘా

**అమరావతి : మే 24(రిపబ్లిక్ న్యూస్)**

ఆఫ్రికా దేశాలలో ఎబోలా వైరస్ కేసులు వేగంగా పెరుగుతున్న నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అప్రమత్తమైంది. వైరస్ వ్యాప్తిని అరికట్టేందుకు రాష్ట్ర వైద్యారోగ్య శాఖ రంగంలోకి దిగింది. ముఖ్యంగా ఆఫ్రికాలోని కాంగో, ఉగాండా, సూడాన్ వంటి దేశాల నుంచి ఆంధ్రప్రదేశ్‌కు వచ్చే ప్రయాణికులకు విమానాశ్రయాల్లోనే ముందస్తు వైద్య పరీక్షలు నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది.రాష్ట్రంలోని అంతర్జాతీయ ప్రయాణాలు జరిగే విశాఖపట్నం, తిరుపతి, విజయవాడ విమానాశ్రయాలపై వైద్యారోగ్య శాఖ ప్రత్యేక దృష్టి సారించింది. వైద్యారోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ ఈ వ్యవహారంపై అన్ని జిల్లాల అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు. ఎబోలా వైరస్ నియంత్రణకు అవసరమైన అన్ని ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని స్పష్టం చేశారు.కేవలం విమానాశ్రయాలే కాకుండా, రాష్ట్రంలోని ప్రధాన ఓడరేవులు, అలాగే పొరుగు రాష్ట్రాల నుంచి వచ్చే రోడ్డు మార్గాల్లోనూ నిఘా ఉంచాలని మంత్రి ఆదేశించారు. ప్రయాణికులలో ఎవరికైనా ఎబోలా వైరస్ లక్షణాలు కనిపిస్తే, వారిని తక్షణమే ఐసోలేట్ చేసి క్వారంటైన్‌కు తరలించేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నట్లు మంత్రి సత్యకుమార్ వెల్లడించారు. ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, అయితే అప్రమత్తంగా ఉండటం అవసరమని అధికారులు పేర్కొంటున్నారు.

# విద్యార్థి మిత్ర రద్దు కాలేదు

**మొదటిపేజీ తరువాయి**

ప్రభుత్వం నిజాయతీగా జాప్యం గురించి వెల్లడిస్తే, దానిని వక్రీకరించి అసలు కిట్లే ఇవ్వరంటూ వైసీపీ పార్టీ విష ప్రచారం చేస్తోందని ఆయన ఆరోపించారు. ఇది జగన్ రెడ్డి వంకర బుద్ధికి నిదర్శనమని విమర్శించారు.పశ్చిమాసియాలో యుద్ధ పరిస్థితుల కారణంగా ముడిసరుకుల ధరలు పెరగడం, రవాణాకు ఆటంకాలు ఏర్పడటంతో యూనిఫాం క్లాత్, బూట్లు, బ్యాగుల సరఫరా ఆలస్యమవుతోందని విద్యాశాఖ అధికారులు తెలిపినట్లు లోకేష్ వివరించారు. అయితే, జూన్ 12న పాఠశాలలు పునఃప్రారంభమయ్యే నాటికి విద్యార్థులందరికీ పాఠ్యపుస్తకాలు, నోట్‌బుక్స్ కచ్చితంగా అందజేస్తామని హామీ ఇచ్చారు.మిగిలిన వస్తువులను కూడా వీలైనంత త్వరగా పంపిణీ చేసేందుకు అధికారులు తయారీ సంస్థలతో నిరంతరం సంప్రదింపులు జరుపుతున్నారని లోకేష్ పేర్కొన్నారు.ద

# మోటార్లకు మీటర్లు కుట్రే

**మొదటిపేజీ తరువాయి**

సమావేశంలో వ్యవసాయ కనెక్షన్లతో పాటు అన్ని గృహ కనెక్షన్లకూ ప్రీపెయిడ్ మీటర్లు బిగించాలని నిర్ణయం తీసుకున్నారని కేటీఆర్ ఆరోపించారు. రాబోయే మూడు నెలల్లో రాష్ట్రవ్యాప్తంగా ఇళ్లలోని పాత మీటర్లను తొలగించి, వాటి స్థానంలో ఈ కొత్త ప్రీపెయిడ్ మీటర్లు ఏర్పాటు చేయాలని చూస్తున్నారని తెలిపారు.గతంలో ప్రధాని మోదీ ఎంత ఒత్తిడి తెచ్చినా, రూ. 30,000 కోట్ల రుణం నిలిపివేసినా నాటి ముఖ్యమంత్రి కేసీఆర్ మీటర్లు పెట్టడానికి అంగీకరించలేదని కేటీఆర్ గుర్తుచేశారు. కానీ, కాంగ్రెస్ ప్రభుత్వం కేవలం మూడు నెలల్లోనే మీటర్లు బిగించాలని నిర్ణయించిందని మండిపడ్డారు. అసెంబ్లీ ఎన్నికలకు ముందే కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ఉచిత విద్యుత్ రద్దు అవుతుందని, మోటార్లకు మీటర్లు వస్తాయని తాము హెచ్చరించిన విషయం ఇప్పుడు నిజమవుతోందని అన్నారు.వ్యవసాయ మోటార్లకు మీటర్లు బిగించకముందే, ఇళ్లకు ప్రీపెయిడ్ మీటర్లు రాకముందే కాంగ్రెస్ ప్రభుత్వాన్ని గద్దె దించాలని ప్రజలకు కేటీఆర్ పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ అవినీతి, అరాచకాలతో పాలన సాగిస్తోందని, ప్రజలు తీవ్ర ఆగ్రహంతో ఉన్నారని, అవకాశం వచ్చినప్పుడు కచ్చితంగా బుద్ధి చెబుతారని ఆయన వ్యాఖ్యానించారు.

# పాక్‌లో రైలుపై ఆత్మాహుతి దాడి..

**మొదటిపేజీ తరువాయి**

వేగంగా రైలును ఢీ కొనటడంతో మూడు కోచ్ లు ధ్వంసం కాగా, మరో రెండు కోచ్ లు పట్టాలు తప్పాయి. సమీపంలో పదికి పైగా వాహనాలు, భవనాలు కూడా ఈ ఘటనలో ధ్వంసమయ్యాయి. జాఫర్ ఎక్స్‌ప్రెస్‌కు అనుబంధంగా ఈ షటిల్ ప్యాసింజర్ రైలు నడుస్తోంది. ఆర్మీ జవాన్లు, వారి కుటుంబ సభ్యులతో ప్రయాణిస్తున్న రైలు స్టేషన్ సమీపంలోని సిగ్నల్ దాటుతుండగా.. ఈ దాడి జరిగింది. మృతుల్లో ఎక్కువమంది సైనికులు, వారి కుటంబ సభ్యులే. అయితే ఈ ఘటనలో సమీపంలో భవనాల్లోని నివసించే వ్యక్తులు కూడా మృతి చెందారు. రైల్వే స్టేషన్ సమీపంలో పేలుడు చోటుచేసుకోవడంతో రైళ్ల రాకపోకల్లో అంతరాయం కలిగింది. ముఖ్యంగా క్వెట్టా నుంచి పెషావర్ వెళ్లే జాఫర్ ఎక్స్‌ప్రెస్‌ను స్టేషన్ లోనే నిలిపివేశారు. అలాగే, ఘటనతో క్వెట్టా వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ ఆసుపత్రులలో అత్యవసర పరిస్థితిని ప్రకటించారు. కాగా, ఈ దాడి పేలుడు ఘటన తమ పనేనని బలోచ్ లిబరేషన్ ఆర్మీ (బిఎల్ ఎ) ప్రకటించింది. పూర్తి భాధ్యత తమదేనని తెలిపింది. ఈ ఆపరేషన్, దాడిలో జరిగిన ప్రాణనష్టం గురించి త్వరలో మరోక ప్రకటన విడుదల చేస్తామని బిఎల్ ఎ తెలిపింది.

# మొక్కజొన్న కొనుగోలుకు రూ.1,800 కోట్లు

**హైదరాబాద్, మే 24(రిపబ్లిక్ న్యూస్)**

తెలంగాణలోని అన్నదాతలకు రేవంత్‌రెడ్డి సర్కార్ తీపి కబురు అందించింది. రాష్ట్రంలో జొన్న, మొక్కజొన్న పంటల కొనుగోళ్లకు భారీగా నిధులను కేటాయిస్తూ కీలక నిర్ణయం తీసుకుంది. ఈ వివరాలను వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వెల్లడించారు. మొక్కజొన్న కొనుగోలుకు రూ.1,800 కోట్లు, జొన్న కొనుగోలుకు రూ.1,100 కోట్లు కేటాయించినట్లు ఆయన తెలిపారు. మొక్కజొన్న సేకరించాలని తాము కోరినప్పటికీ కేంద్ర ప్రభుత్వం స్పందించలేదని, అందుకే రైతులను ఆదుకోవడానికి రాష్ట్ర ప్రభుత్వమే స్వయంగా ముందుకొచ్చిందని మంత్రి స్పష్టం చేశారు.

భారీ దిగుబడుల నేపథ్యంలో రైతులను కాపాడాలనే లక్ష్యంతో సీఎం రేవంత్‌రెడ్డి ఈ నిర్ణయం తీసుకున్నారని తుమ్మల పేర్కొన్నారు. మొక్కజొన్న సేకరణకు ఇదివరకే రూ.4,000 కోట్లు విడుదల చేయగా, తాజా కేటాయింపులతో కలిపి ఆ మొత్తం రూ.5,800 కోట్లకు చేరిందన్నారు. జిల్లాల వారీగా ఈ పంటల సేకరణకు తక్షణమే ఏర్పాట్లు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. దీనితో పాటు పొద్దుతిరుగుడు రైతులను కూడా ఆదుకుంటామని, 25 శాతానికి మించి ఆ పంటను కొనుగోలు చేయాలని సీఎం ఆదేశించారని తెలిపారు.

# హార్మూజ్ తెరుస్తాం.. ఆంక్షలు ఎత్తివేయండి

## : అమెరికాతో ఇరాన్ డీల్?

అంతర్జాతీయంగా తీవ్ర ఉద్రిక్తతలకు దారితీసిన అమెరికా, ఇరాన్ మధ్య వివాదానికి తెరపడే సూచనలు కనిపిస్తున్నాయి. ఇరు దేశాలు 60 రోజుల కాల్పుల విరమణ ఒప్పందం కుదుర్చుకోవడానికి దగ్గరగా ఉన్నాయని, దీనికి సంబంధించిన చర్చలు తుది దశకు చేరుకున్నాయని తెలుస్తోంది. ఈ ఒప్పందంలో భాగంగా ఇరాన్ తన చమురును అమ్ముకోవడానికి అనుమతించడం, కీలకమైన హార్మూజ్ జలసంధిని తిరిగి తెరవడం, వివాదాస్పద అణు కార్యక్రమాన్ని నిలువరించడం వంటి అంశాలు ఉన్నట్లు సమాచారం.ఆక్సియోస్ కథనం ప్రకారం ఈ 60 రోజుల ఒప్పందంలో భాగంగా హార్మూజ్ జలసంధిని ఎలాంటి సుంకాలు లేకుండా తిరిగి తెరవడానికి ఇరాన్ అంగీకరించింది. నౌకల స్వేచ్ఛా రాకపోకల కోసం అక్కడ ఏర్పాటు చేసిన మైన్‌లను తొలగించనుంది. దీనికి బదులుగా, అమెరికా ఇరాన్ ఓడరేవులపై దిగ్బంధనాన్ని ఎత్తివేయనుంది. ఇరాన్ చమురు అమ్మకాలకు వీలుగా కొన్ని ఆంక్షలను సడలించడంతో పాటు స్తంభింపజేసిన ఇరాన్ నిధులను కూడా విడుదల చేయనుంది.

అయితే, ఈ ఒప్పందంలో అత్యంత కీలకమైన ఇరాన్ అణు కార్యక్రమంపై మాత్రం ఇరు దేశాల మధ్య భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. అణ్వాయుధాలను తయారు చేయబోమని, యురేనియం శుద్ధిని నిలిపివేస్తామని ఇరాన్ హామీ ఇవ్వాలని ఒప్పంద ముసాయిదాలో ఉన్నట్లు ‘ఆక్సియోస్‘ పేర్కొంది. కానీ, ప్రాథమిక చర్చల్లో అణు కార్యక్రమం అంశం ఉండదని ఇరాన్ అధికారులు స్పష్టం చేస్తున్నారు. ఇరుపక్షాలు ఒక ప్రాథమిక అవగాహనకు వచ్చిన తర్వాతే ఈ క్లిష్టమైన అంశంపై చర్చిస్తారని ‘న్యూయార్క్ టైమ్స్‘ కూడా నివేదించింది. భారత్ పర్యటనలో ఉన్న అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియో, ఈ ఒప్పందంపై కొన్ని గంటల్లో ప్రపంచం ఒక శుభవార్త వినే అవకాశం ఉందని ఆదివారం ఢిల్లీలో వ్యాఖ్యానించారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కూడా ఒప్పందం చాలావరకు కొలిక్కి వచ్చిందని, అయితే తుదిరూపు రావాల్సి ఉందని తెలిపారు. మరోవైపు ఇరాన్ విదేశాంగ శాఖ ప్రతినిధి ఇస్మాయిల్ బఖాయీ మాట్లాడుతూ.. అమెరికాతో సానుకూల వాతావరణం ఏర్పడుతున్నప్పటికీ, కీలక అంశాలపై ఒప్పందం కుదురుతుందని చెప్పలేమన్నారు.

ఈ చర్చలకు మధ్యవర్తిత్వం వహించిన పాకిస్థాన్, త్వరలోనే మరో విడత చర్చలు నిర్వహించాలని ఆశిస్తున్నట్లు ప్రధాని షెహబాజ్ షరీఫ్ తెలిపారు. శాంతి చర్చలు జరుగుతున్నప్పటికీ ఒకవేళ అమెరికా మళ్లీ యుద్ధాన్ని ప్రారంభిస్తే ఇదివరకటి కంటే తీవ్రమైన పరిణామాలు ఉంటాయని ఇరాన్ చీఫ్ నెగోషియేటర్ మహమ్మద్ బఘేర్ ఘలీబాఫ్ హెచ్చరించడం ఉద్రిక్తతల తీవ్రతకు అద్దం పడుతోంది.

# కూటమి ప్రభుత్వంలో కళలకు పూర్వవైభవం

**మొదటిపేజీ తరువాయి**

బోర్డుప్రమాణ స్వీకారోత్సవం ఆదివారం ఘనంగా జరిగింది. చైర్మన్ గా పి. భరత్ భూషణ్, వైస్ చైర్మన్ సీహెచ్. మెహర్ రమేష్ ప్రమాణస్వీకారం చేశారు. కార్యక్రమంలో సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ,2019 నుండి 2024 వరకు రాష్ట్రంలో కళలు,సినిమా, నాటకం, టీవీ రంగాలు నిర్లక్ష్యానికిగురయ్యాయన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ముఖ్యమంత్రిచంద్రబాబు నాయుడు కళల పునరుద్ధరణకుశ్రీకారం చుట్టారని తెలిపారు.గతంలో నిలిచిపోయిన నంది అవార్డులతో పాటు, నంది నాటకోత్సవాలను మళ్లీప్రారంభిస్తామని చెప్పారు. ఫిలిం డెవలప్మెంట్‌కార్పొరేషన్ బలోపేతం చేసేలా కార్యాచరణరూపొందిస్తు న్నట్లు పేర్కొన్నారు. ఏపీలోఅరకు వ్యాలీ, మారేడుమిల్లి, తిరుపతి, అమరావతి వంటి అద్భుతమైన లొకేషన్లు ఏపీలో ఉన్నాయని, కేవలంతెలుగు చిత్రాలే కాకుండా తమిళ్, బెంగాలీ చిత్రాలుకూడా ఇక్కడ షూటింగ్స్ జరుపుకుంటున్నాయని చెప్పారు.సినీ పరిశ్రమ విస్తరణకుకృషిచేస్తా: భరత్ భూషణ్‌ఆంధ్రప్రదేశ్లో చలనచిత్ర రంగ అభివృద్ధికి,విస్తరణకు తనవంతు కృషిచేస్తానని నూతనంగాబాధ్యతలు స్వీకరించిన చైర్మన్ భరత్ భూషణ్‌తెలిపారు. 1984లో నందమూరి తారకరామారావుడి.వి.యస్. రాజు అధ్యక్షతన ఇలాంటి పూర్తిస్థాయికమిటీని వేశారని, మళ్లీ ఇన్నేళ్ల తర్వాత కూటమి ప్రభుత్వం సినిమా రంగానికి సంబంధించి కొత్త కమిటీనిఏర్పాటు చేసిందని గుర్తుచేశారు.సినీ పరిశ్రమను బతికించుకుందాం: బాలకృష్ణచిత్ర పరిశ్రమకు విజయవాడ ఒక రాజధానిగా, విలసిల్లిందని, ఇప్పటికీ సినిమాల ఆదాయంలో 65శాతం నుండి 70 శాతం వరకు ఆంధ్రప్రదేశ్ నుంచేవస్తుందని సినీ నటులు,





హిందూపురం ఎమ్మెల్యేనందమూరి బాలకృష్ణ తెలిపారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ 1975లో ప్రారంభమైన ఫిల్మ్ డెవలప్మెంట్ కార్పొరేషన్, రాష్ట్ర విభజన అనంతరం 2017లో నవ్యాంధ్రలో అంబికా కృష్ణ చైర్మన్ షిప్ లో తిరిగి ఏర్పా టైన విషయాన్ని ఆయన గుర్తుచేశారు. నంది పురస్కా రాలు, కందుకూరి పురస్కారాల వంటి వాటిని పునరు ద్ధరించాలని, చలనచిత్ర రంగానికి మరిన్ని రాయితీలు కల్పించేలా ప్రభుత్వం ఆలోచన చేస్తుందన్నారు. పరిశ్ర మను బతికించుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉంద న్నారు. ప్రస్తుతం థియేటర్ల యజమానులు, పంపిణీదా రులు, సినీ కార్మికులు కష్టాల్లో ఉన్నారన్నారు.సంస్థ ఎండీ కేఎస్ విశ్వనాథన్‌ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రి ఆలోచనల మేరకుఅమరావతిని కేవలం తెలుగు రాష్ట్రాలకే కాకుండా దేశానికే ఒక క్రియేటివ్ క్యాపిటల్గా మార్చడం ప్రధాన లక్ష్యంగా అడుగులు వేస్తున్నట్లు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర చలనచిత్ర, టెలివిజన్, నాటక రంగ అభివృద్ధి సంస్థమేనేజింగ్ డైరెక్టర్ కె.ఎస్ విశ్వనాథన్ తెలిపారు. సినిమా రంగానికి చెందిన అనుభవజ్ఞుల సలహాలు, పర్యా టక శాఖ మంత్రి సహకారంతో ఏపీలో ఫిల్మ్ ఇండస్ట్రీని పూర్తి స్థాయిలో అభివృద్ధి చేసేందుకు ఏపీఎఫ్టీసీవేగంగా పనిచేస్తుందని విశ్వనాథన్ స్పష్టం చేశారు.ఒకప్పుడు తమిళనాడు, ఆ తర్వాత హైదరాబాద్కుతరలివెళ్లిన చిత్ర పరిశ్రమను, మళ్లీ ఆంధ్రప్రదేశ్లో ఒకమంచి ఫిలిం ఫ్రెండ్లీ వాతావరణం కల్పించేందుకు ఈబోర్డుని ఎంపిక చేశారనిసంస్థ డైరెక్టర్ చిక్కాల మెహర్‌రమేష్ కుమార్ తెలిపారు. కూటమి ప్రభుత్వంఆధ్వర్యంలో సినిమా పరిశ్రమ పురోగతి సాధిస్తుందన్నారు. సినిమా మౌలిక వసతుల అభివృద్ధి చేయడంతో పాటు, ఉపాధి అవకాశాలను మెరుగుపర చడమేతమ లక్ష్యమని చెప్పారు.కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర చలనచిత్ర, టెలివిజన్, నాటకరంగ అభివృద్ధి సంస్థ జనరల్ మేనేజర్‌ముడావత్ శ్రీనివాస్ నాయక్, నాటక రంగ అకాడమీచైర్మన్ గుమ్మడి గోపాల కృష్ణ, తెలుగు ఫిల్మ్ ఛాంబర్‌ఆఫ్ కామర్స్ సభ్యులు, తెలంగాణ ఫిల్మ్ ఛాంబర్ ఆఫ్‌కామర్స్ సభ్యులు, నవ్యంధ్ర ఛాంబర్ ఆఫ్ కామర్స్ సభ్యులు, ఆంధ్రప్రదేశ్ ఫిల్మ్ ఛాంబర్ సభ్యులు,తెలుగు మూవీ ఆర్టిస్ట్ అసోసియేషన్, ఇంఫాముంబాయికి చెందిన సభ్యులు, టీవీ, నాటక రంగానికిచెందిన ప్రముఖులు పాల్గొన్నారు.

# ‘సాగు’కు స్మార్ట్ మీటర్లు ఉండవు

**మొదటిపేజీ తరువాయి**

వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లకు స్మార్ట్ మీటర్లు పెట్టబోమని.. 200 యూనిట్ల ఉచిత విద్యుత్ పథకాన్ని స్మార్ట్ మీటర్లతో గందరగోళం చేయొద్దని, అది సర్కారు హామీ అని, ఎవరికైనా ఉచిత విద్యుత్ ఇవ్వాలని నిర్ణయిస్తే ఆ సబ్సిడీని ప్రభుత్వమే భరిస్తుందని వెల్లడించాయి. స్మార్ట్ మీటర్ల ఏర్పాటుకు అయ్యే ఖర్చును ప్రజల నుంచి వసూలు చేస్తారనే ప్రచారం అసత్యమని, దాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలే భరిస్తాయని,ప్రజలపై ఏ మాత్రం భారం పడదని పేర్కొన్నాయి. దీనికి సంబంధించి 2024లోనే అసెంబ్లీ సమావేశాల్లో సీఎం రేవంత్ రెడ్డి స్పష్టమైన వివరణ ఇచ్చారని.. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో జరిగిన స్మార్ట్‌మీటర్ల ఒప్పందం వివరాలను ఆయన బహిర్గతం చేశారని, అయినా పదేపదే అవే ఆరోపణలు చేస్తూ కొందరు ప్రభుత్వ ప్రతిష్ఠను దెబ్బతీయడానికి ప్రయత్నిస్తున్నారని, ఆ ఆరోపణలు సత్యదూరమని ప్రభుత్వ వర్గాలు వివరించాయి. కేంద్ర సర్కారు విద్యుత్ సంస్కరణల్లో భాగంగానే“ఉదయ్’ (ఉజ్వల్ డిస్కమ్ అస్యూరెన్స్ యోజన) పథకం, అనంతరం ఆర్‌డీఎవీసఎస్ (రీవ్యాంపీపడ్ డిస్ట్రిబ్యూషన్ సెక్టార్ స్కీమ్) అమల్లోకి వచ్చాయని తెలిపారు. డిస్కంల అప్పుల భారం తగ్గించడం, విద్యుత్ కొనుగోలు ఖర్చు–ఆదాయం మధ్య వ్యత్యాసాన్ని తగ్గించడం, సాంకేతిక, వాణిజ్య నష్టాలను నియంత్రించడం ఈ పథకాల ప్రధాన ఉద్దేశమని వివరించారు.

నాటి ఒప్పందంలో..బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఒప్పందాలు జరిగినప్పుడు రాష్ట్ర ప్రభుత్వం తరఫున అప్పటి ఎనర్జీ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అజయ్ మిశ్రా, దక్షిణ తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ తరఫున జి. రఘుమారెడ్డి సం తకం చేసినట్లు ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. ఆ ఒప్పందాల్లోనే ఫీడర్, మీటరింగ్, డిస్ట్రిబ్యూషన్, ట్రాన్స్‌ఫార్మర్ మీటరింగ్, అధిక వినియోగదారులకు స్మార్ట్ మీటర్ల ఏర్పాటు వంటి లక్ష్యాలు పొందుపరిచినట్లు ఆ వర్గాలు వెల్లడించాయి. నెలకు 500 యూనిట్లకు పైగా విద్యుత్తును వాడేవారికి 2018 డిసెంబర్ నాటికి, 200 యూనిట్లకు పైగా వినియోగించే వారికి 2019 డిసెంబర్ నాటికి స్మార్ట్ మీటర్లు ఏర్పాటు చేయాలని అప్పుడే నిర్ణయించారని పేర్కొన్నాయి. ఇప్పుడీ అంశంపై కాంగ్రెస్ ప్రభుత్వాన్ని లక్ష్యంగా చేసుకుని విమర్శలు చేయడం రాజకీయ ప్రయోజనాల కోసమేనని ఆ వర్గాలు ఆరోపిస్తున్నాయి. బీఆర్ఎస్ పాలన లో అంగీకరించిన నిబంధనలను ఇప్పుడు కొత్తగా తెచ్చినట్టుగా ప్రచారం చేస్తున్నారని మండిపడుతున్నాయి. ఆర్‌డీఎవీసఎస్ కింద కేంద్రం నుంచి 60శాతం వరకు గ్రాంట్ రూపం లో నిధులు లభిస్తాయని, ఆ నిధులతో పాత లైన్లు, బలహీన నెట్ వర్క్, అధిక నష్టాలు ఉండే ప్రాంతాల్లోని విద్యుత్ వ్యవస్థను బలోపేతం చేయవచ్చని ప్రభుత్వ వర్గాలు తెలిపా యి. డిస్కంల ఆర్థిక పరిస్థితి మెరుగైతేనే ప్రజలకు నాణ్యమైన విద్యుత్ సరఫరా సాధ్యమవుతుందని పేర్కొన్నాయి. దీనివల్ల రైతుల ఉచిత విద్యుత్‌పై ప్రభావం ఉండదని.. వ్యవసాయ కనెక్షన్లకు స్మార్ట్ మీటర్లు ఏర్పాటు చేయరని.. ఉచిత విద్యుత్ యథాతథంగా కొనసాగుతుందని స్పష్టం చేశాయి. ప్రధానంగా ప్రభుత్వ కార్యాలయాలు, వాణిజ్య సముదాయాలు, అధి క వినియోగం ఉన్న గృహాలు, పరిశ్రమల్లోనే స్మార్ట్ మీటర్ల ఏర్పాటు చేపడతారని తెలిపా యి. విద్యుత్ వినియోగంపై పారదర్శక బిల్లింగ్ నష్టాల నియంత్రణ కోసమే ఈ చర్యలు తప్ప.. వినియోగదారులపై భారం మోపడం లక్ష్యం కాదని ఆ వర్గాలు స్పష్టం చేశాయి.

# ఐకెపివద్ద కొనుగోలు కేంద్రాలను సందర్శించిన రైతు సంఘం సంగారెడ్డి జిల్లా కార్యదర్శి రమేష్ గౌడ్

**ఆందోల్ ప్రతినిధి మే 24 ( ప్రజా రిపబ్లిక్ న్యూస్ )**

ఐకెపి సెంటర్లలో సరిపడా లారీలను పెట్టండి. ధాన్యమును తీసుకోవడంలో నిర్లక్ష్యం చేస్తున్న రైస్ మిల్లర్ పై చర్యలు తీసుకోండి, రైతు సంఘం జిల్లా కార్యదర్శి రమేష్ గౌడ్‌లి. ఈరోజు రైతు సంఘం ఆధ్వర్యంలో రామ్ సాన్ పల్లి , అందోల్ లోవడ్లకొనుగోలు కేంద్రాన్నిసందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి రమేష్ గౌడ్ మాట్లాడుతూ. వడ్ల కొనుగోలు కేంద్రం ప్రారంభమైన నాటి నుండి సరియైన లారీలు లేక రోజుల తరబడి వడ్లు తెచ్చుకొని కొనుగోలు కేంద్రాలలో రైతులు పడిగాపులుకాస్తు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రామ్ సాన్ పల్లి ఐకేపీ సెంటర్ఆధ్వర్యంలో వడ్ల కొనుగోలు సేకరిస్తున్నారు ఈ యొక్క సెంటర్ కు కొత్తపల్లి, తాండ, మూడు గ్రామాల రైతులు వడ్లను తెచ్చి అమ్ముతున్నారు ఇప్పటివరకు కేవలం 12 లారీలు మాత్రమే కొన్నారని ఇంకా సుమారు 15 లారీల పైనవడ్లుఅమ్మకాలకు రైతులు వద్ద వడ్లుఉన్న లారీలను సరఫరాచేయకపోవడంతో. వడ్లు అన్ని బయట ఆరబెట్టి ఉండడంతో ఎండలోఎండిపోతున్నాయి. వర్షం వస్తే రైతులు వాటిని ఎక్కడ పెట్టాలి. కనుక తక్షణమే లారీలను సరఫరా చేసి రైతుల వద్ద ఉన్న వడ్లను వెంటనే కొనుగోలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు . అందోల్ లో నెల రోజుల నుండి వడ్ల కొనుగోలుప్రారంభమైనప్పటికీ కేవలం 7 మంది లేబర్ తోని ఐకెపి వారు వడ్ల కొనుగోలు చేస్తున్నారని లేబర్ లేక లారీలు రాక గత నాలుగు రోజుల నుండి రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటివరకు



ఈ యొక్క సెంటర్ ను ఏ ఒక్క అధికారి తనిఖీ చేయకపోవడంతో ఐకెపివాళ్ళు ఇష్టానుసారంగావడ్లకొనుగోలుచేస్తున్నారని. అడిగిన రైతుల పట్ల దురుసుగా వివరిస్తూ ఇబ్బందుల పాలు చేస్తున్నారని అన్నారు. ఈ యొక్క సెంటర్ సంచులు లేకఅత్యధిక రైతులు ఇబ్బందులు పడుతున్నారు ఈ యొక్క కేంద్రం కు మరిన్ని లారీలు సరఫరా చేసి రైతుల నుండి వడ్ల కొనుగోలు చేయాలని, వర్షం వస్తే. రైతులకు తీవ్రనష్టంజరుగుతుందని తక్షణమే, అన్ని వడ్ల కొనుగోలు కేంద్రాలకు సరిపడా లారీలనుసమకూర్చాలనిఆయనప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కొనుగోలు చేసిన రైతులకు వెంటనే డబ్బులుచెల్లించాలని రైతులకు కొనుగోలు కేంద్రాల వద్ద మంచినీటి నీటి సౌకర్యం కల్పించి వర్షం వస్తే దాన్యం తడవకుండా తగిన ఏర్పాట్లు చేయాలని రాత్రి వేళల్లో వసతి సౌకర్యం కల్పించాలని ఆయన అన్నారు. రైస్ మిల్లర్లు ధాన్యం దించుకోవడంలో నిర్లక్ష్యం కారణంగా లారీలు అక్కడే నిలిచిపోవడంతో కొనుగోలు కేంద్రాలకు రెండు మూడు రోజులకు ఒకసారి వస్తున్నాయి. ఇలాంటి నిర్లక్ష్యం చేస్తున్న రైస్ మిల్లర్ పై చర్య తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు ఈకార్యక్రమంలో. అందోల్ మండల రైతు సంఘం నాయకులులిప్రభాకర్, నరేందర్ గౌడ్ ,రైతులు సాయిలు సంజీవులు యాదయ్య రాములు సుధాకర్ శ్రీనివాస్, నర్సింలు రాములు ఊశయ్య తదితరులు పాల్గొన్నారు

## ఉపాధి కూలీలకు ప్రభుత్వం ఎక్స్‌గ్రేసియా చెల్లించాలి సిఐటియు డిమాండ్.



**రైల్వే కోడూరు మే 24 రిపబ్లిక్ న్యూస్.**

పెనగలూరు మండలం, యలకచర్ల గ్రామంలో, గత నెల 16వ తేదీ ఉపాధి కూలీల ట్రాక్టర్ బోల్తా పడిన దుర్ఘటనలో ఇద్దరు కార్మికులు మృతి చెందగా,53 మంది తీవ్రమైన గాయాలపాలై క్షతగ్రాత్రులైనారని, వారిని ఆదుకోవడంలో, రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, సిఐటియు రాష్ట్ర కౌన్సిల్ నాయకులు సిహెచ్ చంద్రశేఖర్ తీవ్రంగా విమర్శించారు. ఆదివారం విలేకరులతో మాట్లాడుతూ, ట్రాక్టర్లో పరిమితికి మించి కూలీలని 65 మందినీ ఎక్కించడమే ప్రమోదానికి కారణం అన్నారు. ప్రమాద సంఘటన జరిగి, నెలరోజులు దాటిన, కూటమి ప్రభుత్వంగాని, నాయకులు గాని, అధికారులు కానీ, ఏమాత్రం పట్టించుకోలేదని, ఆరోపించారు. తక్షణం ప్రభుత్వం, మృతి చెందిన కుటుంబాలకు, 20 లక్షలు, క్షతగాత్రులై గాయపడిన వారికి ఐదు లక్షలు చొప్పున ఎక్స్ గ్రేషియా చెల్లించాలని డిమాండ్ చేశారు. మృతుల్లో ఇద్దరు, పగడాల పెంచలయ్య, కోనేరు వెంకటయ్య, చనిపోయారని, 53 మందికి, కాళ్లు చేతులు, వెన్నుపూస, తీవ్రమైన గాయాలు, తగిలి, కనీసం ఏడాదిపాటు, ఎటువంటి పని చేయలేని, పరిస్థితుల్లో ఉన్నారన్నారు. రెక్కాడితే గాని డొక్కాడని, కూలీలకు, ఏడాదిపాటు, మస్టర్ వేసి ఆదుకోవాలని కోరారు. ప్రమాదానికి కారకులపై చర్య తీసుకోవాలన్నారు. గత ఏడాది, మామిడి కాయలు లారీ, రెడ్డిపల్లి చెరువు కట్ట కింద మృతులకు సిఐటియు పోరాటా ఫలితంగా, ప్రభుత్వం ఎక్స్ గ్రేషియా చెల్లించిందని, ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. ఈ విషయంలో అధికారులు గానీ, ప్రభుత్వం గాని పట్టించుకోలేదన్నారు.ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిరసనగా సోమవారం ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు, పందికాళ్ళ మనీ, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు, ఓబిలి పెంచలయ్య. తదితరులు పాల్గొన్నారు.ద

## సజావుగా యూ.పీ.ఎస్.సి సివిల్ సర్వీసెస్ పరీక్షలు

### పరీక్ష కేంద్రాలను తనిఖీ చేసిన గంధం చంద్రుడు, జిల్లా కలెక్టర్ ఆనంద్, జాయింట్ కలెక్టర్ విష్ణుచరణ్



**అనంతపురం ఎడ్యుకేషన్, మే 24,(రిపబ్లిక్ న్యూస్):**

జిల్లాలో యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ నిర్వహించే సివిల్ సర్వీసెస్ (ప్రిలిమ్స్) పరీక్షలు – 2026ని సజావుగా నిర్వహించారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని 7 పరీక్షా కేంద్రాల్లో రెండు సెషన్లలో జరిగిన సివిల్ సర్వీసెస్ (ప్రిలిమ్స్) పరీక్షలను ఆంధ్రప్రదేశ్ కార్మిక శాఖ కమిషనర్ , అనంతపురం జిల్లాలో యూ.పి.ఎస్.సి సివిల్ సర్వీసెస్ (ప్రిలిమ్స్) పరీక్షలు –2026 నిర్వహణ పరిశీలకులు గంధం చంద్రుడు పరిశీలించారు. జిల్లా కేంద్రంలోని జీసస్ నగర్ లోని ఎస్.వి. డిగ్రీ , పిజి కళాశాలలో, జె.ఎన్.టి.యు.ఏ ఇంజనీరింగ్ కళాశాలలో రెండు కేంద్రాలను, భైరవ నగర్ లోని కె.ఎస్.ఎన్ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో, క్లాక్ టవర్ సమీపంలోని ప్రభుత్వ పురుషుల కళాశాలలో, శ్రీ కృష్ణదేవరాయ యూనివర్సిటీ ఇంజనీరింగ్ కళాశాలలో, ఎస్.ఎస్.బి.ఎన్ డిగ్రీ కళాశాలలో జరిగిన పరీక్షలను పరిశీలకులు పరిశీలించి పరీక్షల సజావుగా నిర్వహించేలా చర్యలు తీసుకున్నారు. నగరంలోని ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాల, కెఎస్ఎన్ గవర్నమెంట్ డిగ్రీ కాలేజ్ ఫర్ ఉమెన్ కళాశాలల్లో సివిల్ సర్వీసెస్ (ప్రిలిమ్స్) పరీక్షలను జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయా కళాశాలల్లో సివిల్ సర్వీసెస్ (ప్రిలిమ్స్) పరీక్షల కోసం తీసుకున్న పకడ్బందీ చర్యలు, సదుపాయాల కల్పనపై జిల్లా కలెక్టర్ ఆరా తీసి సజావుగా పరీక్షలను నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. అలాగే నగరంలోని ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాల, ఎస్.ఎస్.బి.ఎన్ కళాశాలల్లో జరుగుతున్న సివిల్ సర్వీసెస్ (ప్రిలిమ్స్) పరీక్షలను జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్ తనిఖీ చేశారు. జిల్లాలో సివిల్ సర్వీసెస్ (ప్రిలిమ్స్) పరీక్షలను సజావుగా నిర్వహించడం జరిగింది. అనంతరం జవాబు పత్రాలను తపాలా శాఖ ద్వారా పటిష్టమైన బందోబస్తుతో అనంతపురం నుంచి ఢిల్లీకి తరలించడం జరిగింది.

# అడుగంటిన జలాలు .. ఎండుతున్న పొలాలు

### అప్పులు చేసి నీళ్లు పోసినా ఫలితం శూన్యం -ఆత్మహత్యలే శరణ్యమంటూ రైతుల వేదన

**అనంతపురం / గార్లదిన్నె మే 24,(రిపబ్లిక్ న్యూస్ ):**

అనంతపురం జిల్లా గార్లదిన్నె మండలంలోని కోటంక, మార్తాడు, ముకుందాపురం గ్రామాల్లో భూగర్భ జలాలు పూర్తిగా అడుగంటిపోవడంతో వందల ఎకరాల్లో ఉన్న చీని తోటలు నిట్టనిలువునా ఎండిపోయాయి. దశాబ్దకాలంగా ఆశలతో పెంచుకున్న పంట పొలాలు కళ్లముందే ఎండిపోవడంతో రైతులు తీవ్ర ఆవేదనకు గురవుతున్నారు. లక్షల రూపాయలు అప్పులు చేసి సాగుచేసిన పంట చేతికిరాకపోవడంతో రైతుల కుటుంబాలు భవిష్యత్తుపై ఆందోళన చెందుతున్నారు.పంటలను కాపాడుకునేందుకు రైతులు బోర్లు వేయించినా నీరు పడలేదు. చివరి ప్రయత్నంగా ట్యాంకర్ల ద్వారా నీటిని తెప్పించి తోటలకు పోశారు. అయినప్పటికీ ఎండ తీవ్రత, భూగర్భ జలాల కొరత కారణంగా చెట్లు పూర్తిగా ఎండిపోయాయి. దీంతో రైతుల కష్టమంతా వృథా అయిందని వారు కన్నీరుమున్నీరవుతున్నారు.ఎండిపోయిన తోటలను పరిశీలించేందుకు అఖిల భారత రైతు కూలీ సంఘం,



ప్రజాస్వామ్య హక్కుల పరిరక్షణ సంస్థ, భారత కార్మిక సంఘాల సమాఖ్య నాయకులతో కూడిన పరిశీలన కమిటీ గ్రామాల్లో పర్యటించింది. రైతుల సమస్యలను తెలుసుకొని వారి బాధలను విన్నారు. కమిటీలో అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా నాయకులు సి. నాగరాజు, పి. కిష్ట, రామాంజనేయులు, ఎన్. పెద్దన్న, ప్రజాస్వామ్య హక్కుల పరిరక్షణ సంస్థ జిల్లా కార్యదర్శి ఉపేంద్ర, పట్టణ ప్రజల సంఘం నాయకుడు వీరానారప్ప, భారత కార్మిక సంఘాల సమాఖ్య ప్రతినిధులు ఏసురత్నం, ఎర్రిస్వామి తదితరులు పాల్గొన్నారు.

**రైతులందరికీ బ్యాంకు రుణాలు మాఫీ చేయాలి**

ఈ సందర్భంగా రైతులు మాట్లాడారు పంటల కోసం లక్షలాది రూపాయలు అప్పులు చేశాం. బోర్లు వేసినా నీరు రాలేదు. ట్యాంకర్లతో నీళ్లు తెచ్చి పోశాం. అయినా తోటలు కాపాడుకోలేకపోయాం. ఇప్పుడు ఆత్మహత్యలు మినహా మరో మార్గం కనిపించడం లేదు అంటూ వాపోయారు.

పరిశీలన కమిటీ ప్రభుత్వానికి పలు డిమాండ్లు చేసింది. చీని పంట పూర్తిగా ఎండిపోయిన రైతులందరికీ బ్యాంకు రుణాలు మాఫీ చేయాలని, కొత్త రుణాలు మంజూరు చేసి రైతులను ఆదుకోవాలని కోరింది. భూగర్భ జలాల కొరతతో ఇబ్బంది పడుతున్న రైతులకు ఎల్ఎస్ఐ పథకం ద్వారా ట్యాంకర్లతో నీరు తరలించే ఖర్చులను ప్రభుత్వం భరించాలని డిమాండ్ చేసింది. రైతులను ఆదుకునేందుకు ప్రభుత్వం అన్ని ప్రత్యామ్నాయ మార్గాలను పరిశీలించి తక్షణ చర్యలు తీసుకోవాలని కమిటీ విజ్ఞప్తి చేసింది.

# కుంకనూరు గ్రామ వాసికి బీజేపీ జిల్లా కమిటీలో కీలక బాధ్యత

### బీజేపీ జిల్లా ఎగ్జిక్యూటివ్ సభ్యుడిగా బోడ రవికుమార్ నియామకం

**దేవనకొండ, మే 24( ప్రజా రిపబ్లిక్ న్యూస్ ):-**



దేవనకొండ మండలానికి చెందిన యువ నాయకుడు బోడ రవి కుమార్‌కు భారతీయ జనతా పార్టీ జిల్లా కమిటీలో కీలక బాధ్యత లభించింది. మండలంలోని కుంకనూరు గ్రామానికి చెందిన బోడ రవికుమార్‌ను బీజేపీ జిల్లా ఎగ్జిక్యూటివ్ సభ్యుడిగానియమిస్తూ జిల్లా అధ్యక్షుడు అక్కమ్మ తోట రామకృష్ణ నియామక పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా జరిగిన కార్య క్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని రవికుమార్‌కు అభినందనలు తెలిపారు. పార్టీ బలోపేతానికి కట్టుబడి పని చేయాలని జిల్లా అధ్యక్షుడు సూచించారు. గ్రామ స్థాయి నుంచి పార్టీని మరింత బలపర్చేందుకు కృషి చేయాలని, ప్రజల సమస్యలపై స్పందిస్తూ పార్టీ ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని అన్నారు.జిల్లా కమిటీలో యువ నాయకులకు ప్రాధాన్యత ఇవ్వడం పార్టీ అభివృద్ధికి దోహద పడుతుందని నాయకులు అభిప్రాయపడ్డారు. దేవనకొండ మండలంలో బీజేపీకి మరింత బలం చేకూర్చే విధంగా పనిచేయాలని రవికుమార్‌కుసూచించారు.నూతనంగా బాధ్యతలు స్వీకరించిన బోడ రవికుమార్ మాట్లాడుతూ.. తనపై విశ్వాసం ఉంచి జిల్లా ఎగ్జిక్యూటివ్ సభ్యుడిగా అవకాశం కల్పించిన జిల్లా అధ్యక్షుడు అక్కమ్మ తోట రామకృష్ణతో పాటు పార్టీ ఉన్నత నాయకత్వానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లడమే తన ప్రధాన లక్ష్యమని చెప్పారు. యువతను పార్టీ వైపు ఆకర్షించేందుకు కృషి చేస్తానని, ప్రజా సమస్యల పరిష్కారంలో ఎల్లప్పుడూ ముందుంటానన్నారు. పార్టీ కార్యక్రమాలను గ్రామస్థాయిలో మరింత విస్తృతంగా నిర్వహించి కార్యకర్తలను సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగుతానని తెలిపారు.దేవనకొండ మండలంలో బీజేపీ బలోపేతానికి అంకితభావంతో పనిచేస్తానని రవికుమార్ స్పష్టం చేశారు. కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి వాటిని అందరికీ చేరేలా కృషి చేస్తానన్నారు.ఈ నియామకంతో కుంకనూరు గ్రామంతో పాటు దేవనకొండ మండల బీజేపీ శ్రేణుల్లో ఆనందం వ్యక్తమైంది. పార్టీ కార్యకర్తలు, అభిమానులు, గ్రామ ప్రజలు రవికుమార్‌కు శుభాకాంక్షలు తెలియజేస్తూ ఆయన మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు.

# ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ.





**రైల్వే కోడూరు మే 24 రిపబ్లిక్ న్యూస్.**

రైల్వే కోడూరు పట్టణం ధర్మపురం ప్రాంతానికి చెందిన గంప భరత్ కుమార్ కు ముఖ్యమంత్రి సహాయ నిధి కింద లక్ష 27 వేల 259 రూపాయల చెక్కును ఆదివారం ఆయన స్వగృహానికి వెళ్లి కూడా చైర్మన్, రైల్వే కోడూరు తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు ముక్కా రూపానంద్ రెడ్డి అందజేయడం జరిగినది, అలాగే రైల్వే కోడూరు మండలం అనంతరాజుపేట కు చెందిన పగిలి మధ్యలో 46వేల 84 రూపాయల చెక్కును అదే గ్రామానికి చెందిన వెంకటసుబ్బమ్మకు 75 వేల రూపాయలు అనంతరాజుపేట దిగువుపల్లె కు చెందిన గాలి పెంచలయ్యకు 20280 అనంత రాజంపేట తంబిళ్ళవారిపల్లెకు చెందిన పగిలి నితిన్ కుమార్ రెడ్డికి 58000 కోడూరు పట్టణం తూరుపల్లి కి చెందిన నల్లపురెడ్డి నందగోపాల్ కి లక్ష 42 వేల రూపాయల చెక్కును కోడూరు పట్టణానికి చెందిన సిరిపాల చిన్నయ్యకు రక్షా పన్నెండు వేల ఐదు వందల యాభై మూడు రూపాయలు కోడూరు పట్టణానికి చెందిన షేక్ సబిహా తర్పణ షేక్ పర్వీన్ కి 77299 రూపాయలు కోడూరు మండలం రాఘవరాజపురం గ్రామం చిన్నయ్య మరణానంతరం పెనుకొండ సుబ్రహ్మణ్యం కు 36వేల 84 రూపాయలు కోడూరు శ్రీరామ్ నగర్ కు చెందిన మెరుగు శంకరమ్మ కు 25 వేల 166 రూపాయలు ఓబులపు సరోజ కు 69,579 రూపాయలు మాడలపల్లి వెంకట రవికుమార్ కు 3935 రూపాయలు గంగుల సంపూర్ణమ్మకు 59 వేల 978 రూపాయలు కొమ్మ వెంకటేశుకు 43795 రూపాయలు కోడూరు ఉంగరాల నగరకు చెందిన నాగినేని శోభారాణికి 625 వెంకటమ్మకు 50 ఒకవేల 25 రూపాయలు అనంతరాజుపేటకు చెందిన పుత్తూరు శ్రీనివాసరెడ్డికి 25 వేల రూపాయలు, అనంతరాజుపేట తూరుపల్లికి చెందిన దేసు లీలావతికి 60 వేల రూపాయలు, తురుపల్లి దేసు శ్రీ దక్షిత్ రెడ్డి చిన్నారి తరపున కుటుంబ సభ్యులలో అయినా మళ్లీ సాయి లత 30వేల 170 రూపాయలు, మండలం అనంతరాజుపేట పంచాయతీ తూరుపల్లికి చెందిన నారదశ వెంకటసుబ్బయ్యకు 75 వేల 97 రూపాయలు రూపానందరెడ్డి చేతుల మీదుగా అందుకోవడం జరిగినది అనంతరం ఆయన మాట్లాడుతూ రైల్వే కోడూరు నియోజకవర్గం లో పేద బడుగు బలహీన ఎస్సీ ఎస్టీ మైనారిటీ వర్గాలలో ప్రభుత్వం తరఫున అన్ని విధాల ప్రజలకు ప్రభుత్వం చేయదగినవి ముందుండి సహాయ సహకారాలు చేస్తామని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు మీరు అందరూ కుటుంబ ప్రభుత్వానికి అండగా ఉండాలని సూపర్ పథకాలు మీ అభివృద్ధికి ప్రభుత్వం తీసుకొచ్చినదని వాటిని మీరు సద్వినియోగం చేసుకొని అభివృద్ధి పథంలో నడుస్తూ కుటుంబ ప్రభుత్వానికి బాసటగా నిలవాలని ఆయన వారిని కోరారు ఆయన వెంట ఎండిఏ కూటమి నాయకులు కార్యకర్తలు కార్యక్రమంలో పాల్గొన్నారు

# మహిళలను అవమానించే వ్యాఖ్యలు మానాలి

### మహిళలను పిల్లల్ని కనే యంత్రాలుగా మాట్లాడుతున్న చంద్రబాబుకు మహిళలే గుణపాఠం చెబుతారు

### ఐద్వా నాయకురాలు షేమిమ్ బేగం విమర్శ

**డోన్ ప్రతినిధి, మే 24(రిపబ్లిక్ న్యూస్)**
మహిళలకు ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, ఇప్పుడు మహిళలను పిల్లల్ని కనే యంత్రాలుగా చిత్రీకరిస్తూ మాట్లాడటం తీవ్ర అభ్యంతరకరమని అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) నాయకురాలు షేమిమ్ బేగం విమర్శించారు.ఆదివారం శ్రీనివాస నగర్ కాలనీలో నిర్వహించిన ఐద్వా సమావేశంలో ఆమె మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన జనాభా పాలసీ బాధ్యతారాహిత్యంతో కూడుకున్నదని ఆరోపించారు. అధికారంలోకి వస్తే ప్రతి మహిళకు నెలకు రూ.1500 ఆర్థిక సహాయం అందిస్తామని హామీ ఇచ్చిన ప్రభుత్వం, రెండేళ్లు గడిచినా అమలు




చేయలేదని గుర్తుచేశారు.
ఇప్పుడు మూడో బిడ్డకు రూ.30 వేలు, నాలుగో బిడ్డకు రూ.40 వేలు ఇస్తామని ప్రకటించడం ప్రజలను మోసం చేయడమేనని ఆమె అన్నారు. రాష్ట్రంలో ఇప్పటికీ పిల్లలకు సరైన విద్యా సదుపాయాలు, పోషకాహారం అందడం లేదని పేర్కొన్నారు. పుట్టే పిల్లల్లో మరణాల రేటు అధికంగా ఉందని, ప్రతి వెయ్యి మంది పిల్లల్లో సుమారు 30 మంది మరణిస్తున్నారని తెలిపారు.
ఐదేళ్లలోపు పిల్లల్లో 63 శాతం మంది రక్తహీనతతో బాధపడుతున్నారని, మహిళల్లో 60 శాతం మందికి ఎనీమియా సమస్య ఉందని షేమిమ్ బేగం వెల్లడించారు. ప్రతి ఇద్దరు మహిళల్లో ఒకరు పోషకాహార లోపంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు.
జనాభా పెంపును ప్రోత్సహించే ఆర్ఎస్ఎస్ విధానాలను రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తోందని ఆరోపించిన ఆమె, వెంటనే జనాభా పాలసీని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.
ఈ సమావేశంలో ఐద్వా నాయకులు మాధవి, షాబానాతో పాటు మహిళా కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీకృష్ణ దేవాలయం భూమిపూజ

**యాదవులకు ప్రత్యేక కళ్యాణ మండపం నిర్మాణం**

**ఆధ్యాత్మిక శోభతో శంకుస్థాపన కార్యక్రమం**

**భారీగా తరలివచ్చిన యాదవ సంఘ సభ్యులు**



**శ్రీ సత్యసాయి ప్రతినిధి, మే 24 (రిపబ్లిక్ న్యూస్):**
సత్యసాయి జిల్లా పెనుగొండ నియోజకవర్గంలోని గోరంట్ల మండలంలో యాదవ సంఘం ఆధ్వర్యంలో నిర్మించనున్న శ్రీకృష్ణ దేవాలయం, యాదవ కళ్యాణ మండపం భూమిపూజ కార్యక్రమం ఆదివారం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఆధ్యాత్మిక వాతావరణంలో జరిగిన ఈ కార్యక్రమం యాదవ సమాజంలో కొత్త ఉత్సాహాన్ని నింపింది. గ్రామీణ ప్రాంతాల నుంచి యాదవ సంఘ సభ్యులు, మహిళలు, యువకులు పెద్దఎత్తున తరలి రావడంతో ప్రాంగణం మొత్తం సందడిగా మారింది.
వేద మంత్రోచ్చారణల మధ్య ప్రత్యేక పూజలు నిర్వహించి భూమిపూజ కార్యక్రమాన్ని ఘనంగా చేపట్టారు. అనంతరం ముఖ్య అతిథులు శంకుస్థాపన చేసి నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమానికి జిల్లా మంత్రి కొలుసు పార్థసారథి, బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవితమ్మ, హిందూపురం పార్లమెంట్ సభ్యుడు బికే పార్థసారథి, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి, అనంతపురం మాజీ తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షుడు, కార్మిక సంక్షేమ శాఖ బోర్డు చైర్మన్ వెంకట శివుడు యాదవ్, యాదవ్ కార్పొరేషన్ చైర్మన్ నరసింహ యాదవ్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.





**బీసీ సంక్షేమానికి అనేక పథకాలు అమలు చేస్తున్నాం**

ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ యాదవుల ఆధ్యాత్మిక, సామాజిక, సాంస్కృతిక అభివృద్ధికి ఈ దేవాలయం, కళ్యాణ మండపం కేంద్ర బిందువుగా నిలుస్తాయని పేర్కొన్నారు. సమాజంలో ఐక్యత, పరస్పర సహకారం పెంపొందించేందుకు ఇలాంటి నిర్మాణాలు ఎంతో దోహదపడతాయని తెలిపారు. భవిష్యత్తులో యాదవ సమాజానికి అవసరమైన సామాజిక కార్యక్రమాలు, సమావేశాలు, వివాహాలు నిర్వహించేందుకు కళ్యాణ మండపం ఉపయోగపడుతుందని చెప్పారు.
యువత సమాజ సేవలో ముందుండాలని, సామాజిక బాధ్యతను గుర్తించి సంఘటితంగా పనిచేయాలని నాయకులు పిలుపునిచ్చారు. యాదవ సమాజ అభ్యున్నతికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, బీసీ వర్గాల సంక్షేమానికి అనేక పథకాలు అమలు చేస్తున్నామని వివరించారు. గ్రామీణ ప్రాంతాల్లో సామాజిక ఐక్యత పెంపొందించే కార్యక్రమాలకు ప్రభుత్వం ప్రోత్సాహం అందిస్తుందని తెలిపారు.

**యాదవ సమాజానికి ఇది గౌరవ ప్రతీకగా నిలుస్తుంది**

సత్యసాయి జిల్లా యాదవ సంఘం అధ్యక్షుడు నరసప్ప యాదవ్ మాట్లాడుతూ గోరంట్ల ప్రాంతంలో యాదవులకు ప్రత్యేకంగా దేవాలయం, కళ్యాణ మండపం నిర్మాణం కావడం ఆనందకర విషయమన్నారు. యాదవ సమాజానికి ఇది గౌరవ ప్రతీకగా నిలుస్తుందని పేర్కొన్నారు. సీపీఐ నాయకుడు వేమయ్య యాదవ్, యాదవ్ కార్పొరేషన్ డైరెక్టర్ కేశవయ్య మాట్లాడుతూ యాదవుల ఐక్యతే సమాజ బలమని, అందరూ కలిసి అభివృద్ధి దిశగా ముందుకు సాగాలని కోరారు. ఈ కార్యక్రమంలో యాదవ సంఘ నాయకులు,







ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

# కళ కల కోసం కాదు కళ ప్రజల కోసం

### ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి నంద్యాల జిల్లా కార్యదర్శి శివయ్య



**బేతంచర్ల ప్రతినిధి, మే 24(రిపబ్లిక్ న్యూస్)** ఆదివారం రోజున బెతంచెర్ల సిపిఐ కార్యాలయం లో ఆంధ్రప్రదేశ్ ప్ర జానాట్యమండలి సభ్యత్వం కళాకారులకు ఇవ్వడం జరిగింది అనంతరం శివయ్య మాట్లాడుతూ కళ కల కోసం కాదు కళ ప్రజల కోసం అని ప్రజా చైతన్యం కోసమని ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి నిరంతరం ప్రజల్లో ఉండి నేడు జరుగుతున్న ప్రజా వ్యతిరేక విధానాలపై వివిధ కళారుపాలతో ప్రజలను చైతన్య పరుస్తూ అంతరించి పోతున్న బుర్రకతలు తోలుబొమ్మలాట చెక్కభజన రంగస్థలం నాటక కోలాటం పగటివేశాలు పొడపోతుల వారి కథలు గ్రామాల్లో తప్పేట్లు నవరంగి మేళం సన్నాయి మేళం బుడగ జంగాల కథలు వృత్తి కళలను కాపాడుకోవాలని ఏదైతే మనం ఈరోజు ఆనాటి ఆహారం మంచిది అని జొన్న సంగటి కొర్ర అన్నము సామ అన్నం అర్క అన్నం సద్ద రొట్టె చింత కాయ పచ్చడి రాగి ముద్ద ఆ ఆహారం కోరుకుంటున్నామో ఇప్పుడు మనకు కావాల్సింది ఆనాటి సంగీతం ఆనాటి పాటలు ఆనాటి సాహిత్యం ఆనాటి వీధి నాటకాలు వస్తే ఈ విష సంకృతి పోతుందని అన్నారు కావున రాష్ట్ర ప్రభుత్వం అంతరించిపోతున్న కళలను కాపాడుకోవడానికి గుర్తింపు కార్డులు ఉచిత బస్సు సౌకర్యం గుడులేని నిరుపేద కళాకారులకు ఇల్ల స్థలాలు ఇవ్వాలని 50 సంవత్సరాలు నిండిన వారికీ పెన్షన్ ఇవ్వాలని వారి కళలను ప్రదర్శించడానికి కళా వేదికలు ఏర్పాటు చేయాలనీ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు ఈ సమావేశం లో ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి నంద్యాల జిల్లా నాయకులు చంటి కళాకారుడు డాన్స్ మాస్టర్ నాయక్ సురేంద్ర కిరణ్ తదితరులు పాల్గొన్నారు

# ఇంటి నుండి వెళ్లిపోయిన యువకుడు

### ఆచూకీ కోసం కుటుంబ సభ్యులు ఆవేదన

**బేతంచెర్ల ప్రతినిధి, మే 24(రిపబ్లిక్ న్యూస్)**
నంద్యాల జిల్లా బేతంచర్ల మండలం ముద్దవరం గ్రామం చెందిన యువకుడు. పేరు ముద్దవరం వెంకటాద్రి వయస్సు 29తండ్రి పేరు వెంకటరాముడు ఈనెల ,13వ, తారీఖున ఇంటిలో గొడవపడి ఇల్లు వదిలి వెళ్ళిపోయాడు స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడం జరిగింది. ఇతను ఆచూకీ కోసము ఎదురుచూస్తున్న కుటుంబ సభ్యులు. ఎవరికైనా తెలిస్తే ఈ క్రింది నెంబర్ కి, 7032 65 95 74, సమాచారం ఇవ్వవలసిన కోరుచున్నాము.



# ఘనంగా అఖిఖ శుభకార్యం

**శుభాకాంక్షలు తెలిపిన వివిధ పార్టీల నేతలు -ఆర్ఆర్ఆర్ ఫంక్షన్ హాల్లో సందడి**



**అనంతపురం ప్రతినిధి, మే 24,(రిపబ్లిక్ న్యూస్):**
అనంతపురం పట్టణంలోని ఆర్ఆర్ఆర్ ఫంక్షన్ హాల్లో కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రటరీ మౌలానా నవాజ్ చిష్తిఉల్ ఖాద్రి కుటుంబ సభ్యుల అఖిఖ శుభకార్యం ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ముతవల్లిల సంఘం అధ్యక్షులు కె.యం. షకిల్ షఫీ ముఖ్య అతిథిగా హాజరై కుటుంబ సభ్యులను ఆశీర్వదించారు.ఆధ్యాత్మిక వాతావరణంలో జరిగిన ఈ కార్యక్రమానికి వివిధ రాజకీయ పార్టీల నాయకులు, సామాజిక కార్యకర్తలు, మత పెద్దలు, ప్రజాప్రతినిధులు అధిక సంఖ్యలో హాజరయ్యారు. శుభకార్య సందర్భంగా కుటుంబ సభ్యులకు పలువురు శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు గడ్డం సుబ్రమణ్యం, మార్కెట్ యార్డ్ చైర్మన్ బల్లా పల్లవి, టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీధర్ చౌదరి, మాజీ గ్రంథాలయ చైర్మన్ గౌస్ మొహిద్దిన్, టిడిపి నాయకులు జయరాం నాయుడు, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు దాదా గాంధీ, సీపీఐ నాయకులు జాఫర్, ప్రసాద్, మెహిఫిల్ తాజ్, కాంగ్రెస్ పార్టీ నగర అధ్యక్షులు ఎం.ఎం.డి.ఎ ఇమామ్, మాజీ జిల్లా వక్ఫ్ బోర్డ్ అధ్యక్షులు రిజ్వాన్, టీడీపీ నాయకులు పూల మహబూబ్ బాషా, ఐఎంఎం మహబూబ్ బాషా, మానవ హక్కుల కార్యకర్త జాకీర్ తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమం సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ మత సామరస్యానికి ఇలాంటి శుభకార్యాలు వేదికలవుతాయని పేర్కొన్నారు. అన్ని వర్గాల ప్రజలు కలిసిమెలిసి పాల్గొనడం ఆనందదాయకమని తెలిపారు. అనంతరం అతిథులకు ప్రత్యేక విందు ఏర్పాటు చేశారు.



# విపత్కర వేళ యువత సేవాభావంతో ముందుండాలి

**గాలివానతో విరిగిన చెట్ల తొలగింపులో స్వయంగా పాల్గొన్న కమిషనర్ చల్లా ఓబులేసు**

**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ మే 25)**
ప్రకృతి వైపరీత్యాలు, అత్యవసర పరిస్థితుల సమయంలో యువత సేవాభావంతో ముందుకు వచ్చి సహాయక చర్యల్లో భాగస్వామ్యం కావాలని కర్నూలు నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు పిలుపునిచ్చారు.నగరంలో కురిసిన భారీ వర్షాలు, ఈదురుగాలుల ప్రభావంతో పలుచోట్ల చెట్లు విరిగి రహదారులపై పడిపోయాయి. ఈ నేపథ్యంలో ఆదివారం ఉదయం కమిషనర్ స్వయంగా పలు ప్రాంతాల్లో పర్యటించి పరిస్థితులను పరిశీలించారు. వెంకటరమణ కాలనీతో పాటు ఇతర కాలనీల్లో విరిగిన చెట్ల కొమ్మలను సిబ్బందితో కలిసి తొలగించి, ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా చర్యలు చేపట్టారు.అలాగే బళ్లారి చౌరస్తా, కృష్ణనగర్, సి. క్యాంపు, బి. క్యాంపు ప్రభుత్వ సముదాయాల పరిసరాలు, జోహరాపురం తదితర ప్రాంతాలను సందర్శించి అక్కడి పరిస్థితులను సమీక్షించారు. వర్షపు నీటి నిల్వలు, పూడిక సమస్యలు తలెత్తకుండా వెంటనే గ్యాంగ్‌వర్క్ బృందాలను ఏర్పాటు చేసి పూడికతీత పనులు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, విరిగిన చెట్ల తొలగింపు బాధ్యత



ప్రధానంగా విద్యుత్ శాఖకు చెందినదైనా ప్రజలకు ఇబ్బందులు కలగకుండా మున్సిపల్ సిబ్బంది సమన్వయంతో సహాయక చర్యల్లో పాల్గొంటున్నారని తెలిపారు. పారిశుద్ధ్య, హార్టికల్చర్, ఇంజనీరింగ్, పట్టణ ప్రణాళిక విభాగాలతో పాటు ఇతర శాఖలు సమిష్టిగా పనిచేస్తూ ట్రాఫిక్‌ను సాధారణ స్థితికి తీసుకురావడానికి కృషి చేస్తున్నాయని పేర్కొన్నారు.శనివారం రాత్రి నుంచే అధికారులు అప్రమత్తంగా ఉండి పరిస్థితిని నిరంతరం పర్యవేక్షిస్తున్నారని తెలిపారు. ఇలాంటి విపత్కర పరిస్థితుల్లో యువత ముందుకు వచ్చి సామాజిక బాధ్యతతో సేవా కార్యక్రమాల్లో పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు. సిబ్బంది వచ్చేంత వరకు ఎదురు చూడకుండా ప్రతి ఒక్కరూ తమ పరిసరాల్లో చిన్నచిన్న






సహాయక చర్యలు చేపడితే సమస్యలు త్వరితగతిన పరిష్కారం అవుతాయని సూచించారు.ఈ కార్యక్రమంలో ప్రజారోగ్య అధికారి డాక్టర్ ఎం. రఘు, శానిటేషన్ ఇన్‌స్పెక్టర్లు మునిస్వామి, రవి, రమేష్, హుస్సేన్, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# ఇన్నోవా కారు అదుపుతప్పి బోల్తా

### ఏడుగురు కి తీవ్రంగా గాయాలు

**గుత్తి మే 24 రిపబ్లిక్ న్యూస్**
గుత్తి పట్టణ శివారులోని 44వ నంబర్ జాతీయ రహదారి వన్నెదొడ్డి సమీపంలో ఓ ఇన్నోవా కారు అదుపుతప్పి బోల్తా పడింది. ఈ ప్రమాదంలో కారులో ప్రయాణిస్తున్న ఏడుగురు తీవ్రంగా గాయపడ్డారు. వీరిలో ఇద్దరి పరిస్థితి అత్యంత విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది.బెంగళూరుకు చెందిన మహమ్మద్ సిరాజ్ కుటుంబ సభ్యులు బీజాపూర్‌లో ఉన్న తమ కుమారుడు లుక్మాన్ ఎంబీబీఎస్ గ్రాడ్యుయేషన్ వేడుకకు హాజరై.. తిరిగి ఇన్నోవా కారులో బెంగళూరుకు బయలుదేరారు.ఈ క్రమంలో గుత్తి హైవేపైకి రాగానే కారు టైర్ ఒక్కసారిగా టైర్ బరస్ట్ అయింది. దీంతో కారు డ్రైవర్ నియంత్రణ కోల్పోవడంతో వాహనం వేగంగా రోడ్డుపై బోల్తా పడింది.ప్రమాద సమయంలో కారులో ఉన్న మహమ్మద్ సిరాజ్, అబ్దుల్ ఖాదర్, లుక్మాన్, జోహా, హర్షియా, హరీఫ్ భాషా సహా ఏడుగురు తీవ్రంగా గాయపడ్డారు. స్థానికులు, పోలీసులు వెంటనే స్పందించి క్షతగాత్రులను గుత్తి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అయితే పరిస్థితి విషమంగా ఉండటంతో వైద్యుల సూచనల మేరకు మెరుగైన చికిత్స కోసం వారిని అనంతపురం ఆసుపత్రికి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.



# లారీల కోసం రోడ్డెక్కిన రైతన్నలు



**మెదక్ జిల్లా ప్రతినిధి మే 24( ప్రజా రిపబ్లిక్ న్యూస్ )**

వరి ధాన్యంతూకం వేసి వారం రోజులు అవుతున్నప్పటికీ లారీలు రావడంలేదని సంగాయిపేటలో రైతులు రోడ్డెక్కారు. సుమారు గంటపాటు మెదక్ సంగారెడ్డి ప్రధాన రహదారిపై ధర్నా నిర్వహించారు. వరి ధాన్యంతూకం వేసి వారం రోజులు అవుతున్నప్పటికీ లారీలు రావడంలేదని సంగాయిపేటలో రైతులు రోడ్డెక్కారు. సుమారు గంటపాటు మెదక్ సంగారెడ్డి ప్రధాన రహదారిపై ధర్నా నిర్వహించారు. ట్రాన్స్పోర్ట్ లారీలు రావడంలేదని ప్రైవేట్ లారీలు ధాన్యం లోడ్ చేయాలంటే రూ. 15,000 వరకు డిమాండ్ చేస్తున్నారని రైతుల ఆగ్రహం వ్యక్తం చేశారు. జిల్లా అధికారులు నిర్లక్ష్యం మూలంగానే లారీలు సకాలంలో రావడంలేదని లారీ ట్రాన్స్పోర్ట్ లను రైస్ మిల్లు యజమానులను అదుపులో ఉంచాల్సిన అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని రైతుల ఆరోపించారు. వారం రోజుల క్రితం గ్రామం నుండి వెళ్లిన లారీ ఇప్పటికి ఖాళీ కాకపోవడం అధికారులు పనితీరుకు నిదర్శనంగా రైతులు పేర్కొన్నారు. వర్షాకాలం సీజన్ ప్రారంభం నేపథ్యంలో అదనపు లారీలను ఏర్పాటు చేసి ధాన్యం ఖాళీ చేయించాలని రైతుల డిమాండ్ చేశారు. కొల్చారం ఎస్ఐ మొహమ్మద్ మొయినుద్దీన్ సంగాయిపేటకు చేరుకుని రైతులకు సముదాయించి ఆందోళన విరమింప చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ రైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# భక్తులతో కిటకిటలాడిన బోయకొండ గంగమ్మ ఆలయం



**చౌడేపల్లి ప్రతినిధి మే 24 రిపబ్లిక్ న్యూస్**

ప్రముఖ శక్తి క్షేత్రం శ్రీ బోయకొండ గంగమ్మ ఆలయంలో ఆదివారం భక్తుల సందడి నెలకొంది. వేసవి సెలవులు ముగియనున్న నేపథ్యంలో రాష్ట్రం తో పాటు కర్ణాటక తమిళనాడు తెలంగాణలో నుంచి విశేష సంఖ్యలో యాత్రికులు బోయకొండకు తరలివచ్చారు దీంతో కొండ మొత్తం భక్తజన సంద్రమైంది ఎన్నడూ లేని విధంగా అమ్మవారి క్యూ లైన్లు గాలిగోపురం దాటి మెట్ల వరకు వచ్చింది దాదాపు మూడు గంటల సమయం అమ్మవారి దర్శనానికి పట్టిందని భక్తులు అన్నారు యాత్రికుల వసతి కోసం ఈవో ఉపక కమిషనర్ ఏకాంబరం అనేక చర్యలు చేపట్టారు సొంతంగా తానే ఉంటూ క్యూ లైన్లో భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పలు ఏర్పాట్లు చేశారు అయితే కొండ కింది నుంచి అమ్మవారి సన్నిధానం వరకు ఎక్కడపడితే అక్కడ కార్లు పార్కింగ్ చేయడంతో ట్రాఫిక్ సమస్య అధికమైంది ఉదయం నుంచి సాయంత్రం వరకు భక్తులు బారులు తీరి అమ్మవారిని దర్శించుకున్నారు.

# తుంపర్తి కాలనీని మున్సిపాలిటీలో కలపాలి

## మౌలిక సదుపాయాలు కల్పించాలని కాలనీవాసుల డిమాండ్

## అధికారుల తీరుపై మండిపడ్డ ప్రజా సంఘాల నాయకులు



**శ్రీ సత్య సాయి సంక్షేమం, మే 24,( రిపబ్లిక్ న్యూస్ ):**

సత్యసాయి జిల్లా ధర్మవరం నియోజకవర్గంలోని తుంపర్తి కాలనీని ధర్మవరం మున్సిపాలిటీ పరిధిలో చేర్చాలని కోరుతూ ఆదివారం కాలనీవాసులు సమావేశం నిర్వహించారు. స్థానిక ప్రజలు పెద్దఎత్తున హాజరైన ఈ సమావేశంలో ప్రజా సంఘాల నాయకులు ప్రభుత్వంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎస్పీ (రెవల్యూషనరీ సోషలిస్టు పార్టీ) రాష్ట్ర నాయకుడు మంజుల నరేంద్ర, బీఎస్పీ జిల్లా అధ్యక్షుడు సాకే వినయ్ కుమార్ పాల్గొన్నారు.

**రోడ్లు, డ్రైనేజీ, వీధి దీపాలు వంటి సమస్యలు తీవ్రం**

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ధర్మవరం పట్టణంలో ప్రస్తుతం 40 వార్డులను 48 వార్డులుగా విస్తరిస్తున్న నేపథ్యంలో తుంపర్తి కాలనీని కూడా మున్సిపాలిటీ పరిధిలో చేర్చాలని డిమాండ్ చేశారు. కాలనీలో నివసిస్తున్న ప్రజలు ఎన్నో ఏళ్లుగా కనీస మౌలిక సదుపాయాల కోసం ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. తాగునీరు, రోడ్లు, డ్రైనేజీ, వీధి దీపాలు వంటి సమస్యలు తీవ్రంగా ఉన్నప్పటికీ అధికారులు పట్టించుకోవడం లేదని విమర్శించారు. వెంటనే స్పందించి కాలనీ ప్రజలకు అవసరమైన మౌలిక వసతులు కల్పించాలని ప్రభుత్వ అధికారులను కోరారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజలు మాట్లాడుతూ మున్సిపాలిటీ పరిధిలోకి వస్తేనే తమ సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని అభిప్రాయపడ్డారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి తుంపర్తి కాలనీని ధర్మవరం మున్సిపాలిటీలో విలీనం చేసేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

అధికారులు స్పందించకపోతే భవిష్యత్తులో ప్రభుత్వ కార్యాలయాల ఎదుట ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ప్రజా నాయకులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రంగస్వామి, అశ్వర్థ నారాయణ, శివ, శ్రీనివాసులు తదితర కాలనీవాసులు పాల్గొన్నారు.

# మిస్సింగ్ కేసుల ఛేదనలో ఆధునిక సాంకేతికతను వినియోగిస్తున్న కర్నూలు పోలీసులు

## సిసిటిఎన్ఎస్ ఎపి 360 యాప్ ద్వారా ఎఫ్ఆర్ఎస్ (ముఖ గుర్తింపు) వ్యవస్థ టెక్నాలజీతో మిస్సింగ్ కేసులను ఛేదిస్తున్న పోలీసులు

**కర్నూలు క్రైమ్ ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ మే 24)**

కనిపించకుండా పోయిన వ్యక్తులను గుర్తించడంలో ఆధునిక సాంకేతికత కీలక పాత్ర పోషిస్తున్నదని కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్, ఐపీఎస్ తెలిపారు.


మిస్సింగ్ కేసుల ఛేదనలో కర్నూలు జిల్లా పోలీసులు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థవంతంగా వినియోగిస్తూ వేగవంతమైన ఫలితాలు సాధిస్తున్నట్లు ఎస్పీ వెల్లడించారు.

ఆంధ్రప్రదేశ్ ఫైబర్ నెట్ సేవలలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా సుమారు 15 వేల విశ్లేషణాత్మక సీసీ కెమెరాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఇందులో భాగంగా కర్నూలు జిల్లా వ్యాప్తంగా సుమారు 722 ఆధునిక మ్యాట్రిక్స్ స్మార్ట్ టెక్నాలజీ సీసీ కెమెరాలు ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు.

ఈ కెమెరాల్లో ముఖ గుర్తింపు వ్యవస్థ, ఆటోమేటిక్ నంబర్ ప్లేట్ గుర్తింపు వ్యవస్థతో పాటు ఇతర విశ్లేషణాత్మక సాంకేతిక వ్యవస్థలు పనిచేస్తున్నాయని తెలిపారు. ఈ కెమెరాలన్నీ అమరావతిలోని రియల్ టైమ్ గవర్నెన్స్ సొసైటీ నియంత్రణ కేంద్రం ద్వారా సీసీటీఎన్ఎస్ ఏపీ 360 యాప్ సహాయంతో పర్యవేక్షించబడుతున్నాయని, అలాగే అన్ని జిల్లా కంట్రోల్ రూమ్‌లు మరియు పోలీస్ స్టేషన్లతో అనుసంధానించబడినట్లు వివరించారు.

ఇటీవల కర్నూలు తాలూకా పోలీస్ స్టేషన్‌లో నమోదైన మిస్సింగ్ కేసులో కనిపించకుండా పోయిన వ్యక్తిని మదనపల్లిలో గుర్తించినట్లు తెలిపారు. అదేవిధంగా పెద్దకడుబూరు పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన కేసులో బాధితుడిని తిరుపతిలో, నందవరం పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన కేసులో వ్యక్తిని విజయవాడలో గుర్తించి సురక్షితంగా వారి కుటుంబ






సభ్యులకు అప్పగించినట్లు వెల్లడించారు.

రాష్ట్ర స్థాయిలో అందుబాటులో ఉన్న ముఖ గుర్తింపు సాంకేతిక వ్యవస్థ ద్వారా కనిపించకుండా పోయిన వ్యక్తుల ఆచూకీ కోసం వేగవంతమైన చర్యలు చేపడుతున్నామని తెలిపారు. ఈ సాంకేతికత మిస్సింగ్ కేసుల ఛేదనలో అత్యంత కీలకంగా ఉపయోగపడుతున్నదన్నారు.

ముఖ గుర్తింపు కెమెరాలు వ్యక్తుల ముఖాలను గుర్తించే ఆధునిక సాంకేతిక వ్యవస్థ అని తెలిపారు. ఈ కెమెరాలు వ్యక్తుల ముఖాలను స్కాన్ చేసి, పోలీసుల డేటాబేస్‌లో ఉన్న ఫోటోలతో పోల్చి ఆ వ్యక్తిని గుర్తిస్తాయని వివరించారు.

అదేవిధంగా, ఆస్తి నేరాలకు పాల్పడే నేరస్తులు, కేసుల్లో పరారీలో ఉన్న నిందితులు మరియు నేరచరిత్ర కలిగిన వ్యక్తుల అనుమానాస్పద కదలికలపై కూడా ఈ కెమెరాల ద్వారా కర్నూలు పోలీస్ కమాండ్ కంట్రోల్ రూమ్‌కు వెంటనే హెచ్చరికలు అందుతున్నాయని తెలిపారు.

ఈ సాంకేతికతను ముఖ్యంగా:

- కనిపించకుండా పోయిన వ్యక్తుల గుర్తింపు
- నేరస్తుల కదలికల పర్యవేక్షణ
- దొంగిలించబడిన వాహనాల గుర్తింపు
- అనుమానాస్పద కదలికల పర్యవేక్షణ

కోసం వినియోగిస్తున్నట్లు తెలిపారు.

బస్టాండ్లు, రైల్వే స్టేషన్లు, ముఖ్యమైన ప్రభుత్వ కార్యాలయాలు, ఆసుపత్రులు, దేవాలయాలు, మసీదులు, స్టేడియాలు, మార్కెట్ యార్డులు, రద్దీగా ఉండే షాపింగ్ కాంప్లెక్స్‌లు, ట్రాఫిక్ జంక్షన్లు వంటి ప్రాంతాల్లో ఈ కెమెరాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

తమ కుటుంబ సభ్యులు లేదా వాహనాలు కనిపించకుండా పోయిన సందర్భాల్లో ప్రజలు వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలని సూచించారు. ప్రతి ఫిర్యాదును అత్యంత ప్రాధాన్యతతో తీసుకుని తక్షణ చర్యలు చేపడుతున్నామని కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్, ఐపీఎస్ తెలిపారు.

# రౌడీషీటర్లకు,నేరచరిత్ర కలిగిన వారికి కౌన్సిలింగ్

## నేర ప్రవృత్తికి స్వస్తి పలికి సమాజంలో మంచి పౌరులుగా మెలగాలి

## చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉండండి-పోలీసు అధికారులు



**నంద్యాల క్రైం, మే 24, (రిపబ్లిక్ న్యూస్):** జిల్లా ఎస్పీ శ్రీ సునీల్ షోరాణ్ ఆదేశాల మేరకు జిల్లాలో నేరనియంత్రణ, శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా జిల్లా వ్యాప్తంగా పోలీసు అధికారులు వారి పోలీస్ స్టేషన్ల పరిధిలో నివసిస్తున్న రౌడీ షీటర్లకు ,నేరచరిత్ర గలవారికి ,చెడు నడత కలిగిన వ్యక్తులకు సత్ప్రవర్తనతో జీవించాలని, నేర ప్రవృత్తికి స్వస్తి పలకాలని, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని కౌన్సెలింగ్ నిర్వహించారు. అనంతరం ప్రస్తుతం వారు జీవిస్తున్న విధానం, జీవనోపాధికి చేస్తున్న వృత్తులపై ఆరా తీశారు.అసాంఘిక, చట్ట వ్యతిరేక కార్యకలాపాలలో పాల్గొన్న రాదని మీపై నిరంతరం నిఘా ఉంటుందని,పోలీసుల మాటలను వినకుండా అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే పీడీ యాక్ట్, బైండోవర్ కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని పోలీస్ అధికారులు హెచ్చరించారు.

# వైభవంగా సాంస్కృతిక సంబురాలు

## అలరించిన నృత్యాలు, ఆటలు, పాటలు

## ప్రత్యేక ఆకర్షణగా పలువురి ప్రదర్శనలు



**మెదక్ జిల్లా ప్రతినిధి మే 24( ప్రజా రిపబ్లిక్ న్యూస్)**

ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా యువజన, క్రీడ, టూరిజం వారోత్సవాల సందర్భంగా సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో సాంస్కృతిక సంబురాలు శు క్రవారం వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అదనపు కలెక్టర్ నగేష్ హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.

ఈ సందర్భంగా విద్యార్థులు, యువతీ, యువకుల జానపద, ఆధ్యాత్మిక, సంప్రదాయ నృత్యాలు అలరించాయి. ఆటలు, పాటలు, ప్రత్యేక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి.

యువజన, క్రీడ, టూరిజం వారోత్సవాలు ఈ నెలవరకు నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమంలో యువజన క్రీడ శాఖ అధికారి రమేష్ సంబంధిత అధికారులు మరియు నటరాజ్ కళ తోరణం నాట్య గురువు శివాని గారు శిష్య బృందం నాట్య ప్రదర్శన అడిషనల్ కలెక్టర్ ఎస్పీ గారితో ప్రశంసలు పొందారు

# ది అనంతపూర్ నైట్ పోస్టర్లు ఆవిష్కరణ

## మంత్రుల చేతుల మీదుగా సినీ పోస్టర్ల విడుదల -స్థానిక ప్రతిభకు ప్రోత్సాహంగా చిన్న చిత్రం నిర్మాణం

## సినీ రంగంలో అడుగుపెడుతున్న యువ నిర్మాత, దర్శకుడు









**అనంతపురం మే 24,(రిపబ్లిక్ న్యూస్):**

జీఎంఎస్ గ్యాలరీ ఫిలిమ్స్ బ్యానర్‌పై రూపొందిన "ది అనంతపూర్ నైట్ " అనే చిన్న చిత్రం పోస్టర్లను ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్, బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవితమ్మ ఘనంగా ఆవిష్కరించారు. స్థానిక యువత ప్రతిభను ప్రోత్సహించే ఉద్దేశంతో రూపొందిన ఈ చిత్రం ప్రమోషన్ కార్యక్రమం ఆదివారం సందడిగా జరిగింది.గోరంట్లకు చెందిన జీఎం సురేష్ నిర్మాతగా, పెనుకొండకు చెందిన భాష దర్శకత్వంలో ఈ చిన్న చిత్రం నిర్మితమైంది. అనంతపురం ప్రాంతీయ నేపథ్యాన్ని ప్రతిబింబించేలా రూపొందించిన ఈ చిత్రం ప్రేక్షకులను ఆకట్టుకుంటుందని చిత్రబృందం ఆశాభావం వ్యక్తం చేసింది.

**భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయికి చేరుకోవాలి**

ఈ సందర్భంగా మంత్రులు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల నుంచి సినీ రంగంలోకి వస్తున్న యువతను ప్రోత్సహించాల్సిన అవసరం ఉందన్నారు. సృజనాత్మకతతో ముందుకు వస్తున్న యువ నిర్మాతలు, దర్శకులు భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. చిన్న చిత్రాలు సమాజానికి సందేశాత్మక అంశాలను చేరవేయడంలో కీలక పాత్ర పోషిస్తున్నాయని పేర్కొన్నారు.

**ప్రేక్షకుల ఆదరణతో మరిన్ని మంచి చిత్రాలు తీస్తాం**

నిర్మాత జీఎం సురేష్ మాట్లాడుతూ కొత్త తరహా కథాంశంతో "ది అనంతపూర్ నైట్ " చిత్రాన్ని రూపొందించామని తెలిపారు. దర్శకుడు భాష మాట్లాడుతూ స్థానిక కళాకారులు, సాంకేతిక నిపుణులతో కలిసి చిత్రాన్ని పూర్తి చేశామని చెప్పారు. ప్రేక్షకుల ఆదరణతో మరిన్ని మంచి చిత్రాలు తీసేలా ప్రయత్నిస్తామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో చిత్ర నటీనటులు, సాంకేతిక నిపుణులు, సినీ అభిమానులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. పోస్టర్ ఆవిష్కరణ అనంతరం చిత్రబృందానికి మంత్రులు శుభాకాంక్షలు తెలిపారు.

### యాదగిరిగుట్టలో అధికారుల సమన్వయలోపంపై

# సీఎం రేవంత్‌రెడ్డి సీరియస్

**హైదరాబాద్, మే 24 :** తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి నిన్న(శనివారం) యాదాద్రి భువనగిరి జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన యాదగి రిగుట్టలో విస్తృతంగా పర్యటించారు. తన పర్యటన సందర్భంగా జరిగిన అధికారుల సమన్వయలోపంపై సీఎం తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. హెలికాప్టర్ ల్యాండింగ్ నుంచి షెడ్యూల్ కార్యక్రమాల నిర్వహణ వరకు పలు అంశాల్లో గందరగోళం చోటుచేసుకోవడంతో ముఖ్యమంత్రి సీరియస్ అయ్యారు. అధికార యంత్రాంగంలో సమన్వయ లోపం ..అలాటింగ్ ప్రకారం సీఎం హెలికాప్టర్ ప్రధాన గుట్ట కింద ఉన్న హెలిపాడ్‌లో దిగాల్సి ఉండగా, అనూహ్యంగా దాదాపు రెండు కిలోమీటర్ల



దూరంలోని పెద్ద గుట్టపై ఉన్న హెలిపాడ్‌లో ల్యాండ్ అయింది.

దీంతో సీఎం రాక కోసం ప్రధాన హెలిపాడ్ వద్ద ఎదురుచూస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులు ఒక్కసారిగా అయోమయానికి గురయ్యారు. హెలికాప్టర్ వేరే చోట ల్యాండ్ కావడంతో అధికారులు, ఎమ్మెల్యేలు, ఇతర ప్రజాప్రతినిధులు హుటాహుటిన అక్కడికి చేరుకునేందుకు పరుగులు తీశారు. ఈ పరిణామం అధికార యంత్రాంగంలో సమన్వయ లోపాన్ని బహిర్గతం చేసిందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి ఉన్నతాధికారుల నుంచి సీఎం వివరణ..ఈ ఘటనపై సీఎం రేవంత్‌రెడ్డి ఉన్నతాధికారుల నుంచి వివరణ కోరారు. ముఖ్యంగా సీఎస్, డీజీపీ స్థాయిలో ఈ వ్యవహారంపై నివేదిక ఇవ్వా లని ఆదేశించారు.

## అకాల వర్షాలతో రైతులు ఆందోళన చెందవద్దు
## : మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి



**హైదరాబాద్, మే24:** ధాన్యం కొనుగోలు ప్రక్రియలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని ఉన్నతాధికారులను పౌర సరఫరాలు, భారీ నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆదేశించారు. తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా వరి ధాన్యం కొనుగోళ్లపై ఆదివారం హైదరాబాద్‌లో సహచర మంత్రులు, ఉన్నతాధికారులతో ఆయన వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ధాన్యం సేకరణ వేగవంతం చేయాలని అధికారులకు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి దిశానిర్దేశం చేశారు. రైతులకు చెల్లింపుల పురోగతిపై ప్రత్యేకంగా చర్చించారు.తాలు, తరుగు పేరుతో కోతలు వేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. రైతుకు నష్టం చేసే చర్యలను రాష్ట్ర ప్రభుత్వం ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించదన్నారు. కాంటా కోసం వేచి ఉన్న 8.50 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం వెంటనే కొనుగోలు చేయాలని అధికారులను ఈ సందర్భంగా ఆదేశించారు. కొనుగోలు కేంద్రాలకు వచ్చిన ధాన్యాన్ని త్వరితగతిన మిల్లులకు తరలించాలని స్పష్టం చేశారు. అకాల వర్షాలతో ఆందోళన చెందవద్దని.. తడిసిన ధాన్యాన్ని కూడా ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని రైతులకు మంత్రి ఉత్తమ్ హామీ ఇచ్చారు. తడిసిన ధాన్యం కొనుగోలు చేయకుంటే.. మిల్లర్లు, కొనుగోలు సిబ్బందిపై కఠిన చర్యల తప్పవని హెచ్చరించారు.రైతుల్లో గందరగోళం సృష్టించవద్దంటూ అధికారులను మంత్రి ఉత్తమ్ ఆదేశించారు. ఖరీఫ్,
రబీ కలిపి రైతులకు రూ.45 వేల కోట్లు చెల్లింపులు చేశామన్నారు.

## ఈ సారి వారికి టికెట్లు ఉండవు
### కేటీఆర్ సంచలన ప్రకటన..!!



**హైదరాబాద్, మే 24 :**తెలంగాణ రాజకీయాల్లో కీలక పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. జూన్ 2 ఆవిర్భావ దినోత్స వ వేళ.. రేవంత్ ప్రభుత్వం కొత్త పథ కాలు.. నిర్ణయాలు అమలు చేసేందుకు సిద్ధ మైంది. రేవంత్ ప్రభుత్వం లక్ష్యంగా బీఆర్ఎస్ రాజకీయంగా కొత్త వ్యూహాలు అమలు చేస్తోంది. త్వరలో గ్రేటర్ హైదరాబాద్ ఎన్నికలు జరిగే అవకాశం ఉండటంతో.. అటు బీజేపీ సైతం రాజకీయంగా కీలక అడుగులు వేస్తోంది. ఇదే సమయంలో కేటీఆర్ చేసిన వ్యాఖ్యలు ఆసక్తి కరంగా మారాయి.వచ్చే అసెంబ్లీ ఎన్నికలే లక్ష్యంగా తెలంగాణలో మూడు ప్రధాన రాజకీయ పార్టీలు కొత్త వ్యూహాలు సిద్ధం చేస్తున్నాయి. ప్రభుత్వం పైన వ్యతిరేకత ఎక్కువగా ఉందని.. తిరిగి తామే అధికారంలోకి వస్తామని బీఆర్ఎస్ నేతలు ధీమా వ్యక్తం చేస్తున్నారు. అయితే, 2034 ఎన్నికల వరకు తానే సీఎం గా ఉంటానని రేవంత్ పదే పదే చెబుతున్నారు. అటు బీజేపీ నేతలు సైతం ప్రజలు తమతో నే ఉన్నారని చెబుతున్నారు. ఈ సమయంలోనే కేటీఆర్ కీలక వ్యాఖ్యలు చేసారు. నాయకుల చుట్టూ తిరిగే వాళ్లకు కాదు.. ప్రజల చుట్టూ తిరిగే నాయకులకు టికెట్లు ఇస్తామని కేటీఆర్ స్పష్టం చేశారు. అంబర్‌పేట్ నియోజకవర్గ ముఖ్య కార్యకర్తల సమావేశంలో కేటీఆర్ మాట్లాడుతూ ఎవరికీ కూడా పలానా వారికి టిక్కెట్లు ఇస్తామని వాగ్ధానాలు చేయలేమని... ఎవరు ఎక్కువ ఉరు కుతరో.. ఎవరెక్కువ తండ్లాడుతరో.

## కేంద్రం ప్రజలకు 'స్లో పాయిజన్' ఇస్తోంది..
# కేజ్రీవాల్ సంచలనం


**న్యూఢిల్లీ :**ప్రస్తుతం పశ్చిమాసియాలో ఉద్రిక్తతల నేపథ్యంలో ప్రపంచ దేశాలు సంక్షోభంలో కూరుకుపోయాయి. చమురు, గ్యాస్ రవాణా నిలిచిపోయింది. దాంతో ప్రపంచ దేశాలతోపాటు భారత్ లోనూ ఇరాన్– అమెరికా యుద్ధ సెగలు తాకుతున్నాయి. అయితే వారం రోజుల వ్యవధిలోనే చమురు సంస్థలు మూడు సార్లు పెట్రోల్, డీజిల్ ధరలను పెంచిన విషయం తెలిసిందే. అయితే దేశంలో వరుసగా పెరుగుతున్న పెట్రోల్, డీజిల్, ఎల్ పీజీ ధరలపై ఆమ్ ఆద్మీ పార్టీ జాతీయ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా వీడియో పోస్ట్ చేశారు.గత 10 నుంచి 15 రోజుల్లో కేంద్ర ప్రభుత్వం పెట్రోల్, డీజిల్ ధరలను మూడుసార్లు పెంచిందని కేజ్రీవాల్ విమర్శించారు. ఈ విధంగా ప్రతిరోజూ ధరలను పెంచడం ద్వారా కేంద్ర ప్రభుత్వం దేశ ప్రజలకు స్లో పాయిజన్ ఇస్తోందని ఆయన కీలక ఆరోపణలు చేశారు. గత రెండు



వారాల్లోనే పెట్రోల్, డీజిల్ ధరలు లీటర్ కు రూ. 4 నుంచి రూ.5 వరకు పెరిగాయని.. గ్యాస్ సిలిండర్ల ధరలు కూడా విపరీతంగా పెరిగాయని ఆయన పేర్కొన్నారు. భవిష్యత్తులో ధర రూ. 150 కు చేరుకుంటుందనే పుకార్ల వల్ల ప్రజలు తీవ్ర భయాందోళనల్లో, షాక్ లో ఉన్నారని దీనిపై ప్రభుత్వం ఎలాంటి స్పష్టత ఇవ్వడం లేదని దుయ్యబట్టారు.
రష్యా, ఇరాన్ దేశాలు భారత్ కు తక్కువ ధరకే ముడి చమురు, గ్యాస్ అందించడానికి సిద్ధంగా ఉన్నాయని.. అయినప్పటికీ కేంద్ర ప్రభుత్వం వాటిని కొనుగోలు చేయడానికి నిరాకరిస్తోందని కేజ్రీవాల్ ఆరోపణలు చేశారు. కేంద్రం ఎందుకు ఈ ప్రతిపాదనలను తిరస్కరిస్తుందో చెప్పాలని డిమాండ్ చేశారు. కేవలం ధరల పెరుగుదలే కాకుండా దేశంలోని పలు ప్రాంతాల్లో ఇంధన కొరత ఏర్పడిందని కేజ్రీవాల్ ఆరోపించారు. గుజరాత్ లో డీజిల్ కోసం పెట్రోల్ పంపుల వద్ద ట్రాక్టర్ల సుదీర్ఘ క్యూలు ఉన్నాయని.. ఉత్తర్ ప్రదేశ్ లోని గోరఖ్ పూర్, మహారాష్ట్ర లోని అకోలా, బుల్దానా వంటి ప్రాంతాల్లో కూడా ఇంధనం, గ్యాస్ కోసం ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ఈ మేరకు కొన్ని వీడియో క్లిప్ లను కేజ్రీవాల్ రిలీజ్ చేశారు.

## ప్రొఫెసర్ నాగేశ్వర్‌పై పెట్టిన కేసులను
# తక్షణమే ఉపసంహరించుకోవాలి..
### ఏపీ సర్కారుకు హరీశ్‌రావు డిమాండ్

**హైదరాబాద్, మే 24 :**జనసేన అధినేత, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌పైన, కూటమి ప్రభుత్వంపైన ప్రముఖ రాజనీతి విశ్లేషకుడు ప్రొఫెసర్ కే నాగేశ్వర్ చేసిన వ్యాఖ్యలు రెండు తెలుగు రాష్ట్రాల్లో తీవ్ర రాజకీయ దుమారం రేపాయి. వైసీపీ అధినేత జగన్‌ను అరెస్ట్ చేయా లంటూ పవన్ కల్యాణ్ కేంద్ర హోంమంత్రి అమిత్ షాను కోరినట్టు, జగన్ మనకు లాంగ్ టైమ్ ఫ్రెండ్, ఆయనతో స్నేహంగా ఉండాలని పవన్‌కు అమిత్ షా చెప్పినట్టు ప్రొఫెసర్ నాగేశ్వర్ చేసిన కామెంట్స్‌ను జనసేన పార్టీ తీవ్రంగా తప్పుబట్టింది.ప్రొఫెసర్ నాగేశ్వర్ వైసీపీకి తొత్తుగా మారి అవాస్తవాలు మాట్లాడు తున్నారంటూ సోషల్ మీడియాలో జనసైనికులు పెద్ద ఎత్తున విమర్శలు గుప్పించారు. ఏపీలోని పలు పోలీస్ స్టేషన్లలో ఆయనపై ఫిర్యాదులు కూడా చేశారు. దాంతో తీవ్ర ఒత్తిడి ఎదుర్కొన్న ప్రొఫెసర్ నాగేశ్వర్.. తాను చేసిన వ్యాఖ్యలను వెనక్కి తీసుకుంటున్నట్లు ప్రకటించారు. అయినప్పటికీ ఆయనపై నమోదైన కేసులను ఏపీ పోలీసులు ఇంకా కొనసాగిస్తుండడంపై భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. దీనిపై తాజాగా తెలంగాణ మాజీ మంత్రి, బీఆర్ఎస్ సీనియర్ నేత హరీశ్ రావు స్పందించారు.ఎక్స్ వేదికగా ఆయన ఏపీ ప్రభుత్వ తీరును తప్పుబడుతూ ఒక పోస్ట్ చేశారు. ప్రొఫెసర్ నాగేశ్వర్ తన వ్యాఖ్యలను బేషరతుగా ఉపసంహరించుకున్నట్లు ప్రకటించిన తర్వాత కూడా, కక్షపూరిత ధోరణితో ఆయనపై కేసులు నమోదు చేసి వేధించడం ఎంతమాత్రం సరికాదని హరీశ్ రావు హితవు పలికారు. భావప్రకటనా స్వేచ్ఛను గౌరవించాలని, ప్రొఫెసర్‌పై పెట్టిన అన్ని కేసులను ఏపీ ప్రభుత్వం తక్షణమే



ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. అయితే హరీశ్ రావు చేసిన ఈ పోస్టుపై ఏపీ ప్రభుత్వం, జనసేన శ్రేణులు ఎలా స్పందిస్తాయో చూడాలి.

## ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేసే వరకు పోరాటం చేస్తానన్న రాహుల్..
# మండిపడ్డ బీజేపీ



**న్యూఢిల్లీ :**నీట్ పేపర్ లీకేజీ ఘటనలో ప్రధాన బాధ్యుడిగా భావిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ మరోసారి డిమాండ్ చేశారు. ఆయన రాజీనామా చేయడం లేదా పదవి నుంచి తొలగించడం జరిగేంత వరకు తన పోరాటం ఆగబోదని ఆయన స్పష్టం చేశారు. ఈ అంశంపై ఆదివారం ఎక్స్ వేదికగా స్పందించారు. భవిష్యత్‌లో ఇలాంటి ఘటనలు జరగకుండా చూడాలన్నారు."లక్షలాది మంది యువత వీధుల్లో ఉన్నప్పుడు.. 22 లక్షల మంది పిల్లల భవిష్యత్ ప్రమాదంలో ఉన్నప్పుడు ప్రధాని మోదీ మౌనంగా ఉన్నారు. ప్రభుత్వం ఈ అంశంపై దృష్టా సారించకుండా తప్పించుకోవడానికి ప్రయత్నిస్తోంది. ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేసే వరకు, భవిష్యత్‌లో ఇలా నీట్ పేపర్ లీకేజీ అరికట్టేలా తగిన చర్యలు తీసుకునేంత వరకు మా పోరాటం కొనసాగుతూనే ఉంది" అని రాహుల్ గాంధీ అన్నారు. నీట్ పేపర్ లీక్, రద్దు జరిగినప్పటి చేస్తూనే ఉన్నారు.



## చంద్రబాబు అణచివేత చర్యలతో ఏపీలో ప్రజాస్వామ్యం ప్రమాదం

**అమరావతి :** ఏపీలో చంద్రబాబు అణచివేత చర్యలతో ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడిందని వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. నియంతలా మారిన చంద్రబాబు పోలీసు రాజ్యాన్ని నడిపిస్తున్నారని ట్విటర్ ఆరోపించారు. ప్రశ్నిస్తున్న ప్రతిపక్ష నాయకులు, జర్నలిస్టులు, సోషల్ మీడియా యాక్టివిస్టుల గొంతు నులుముతున్నారని వెల్లడించారు.గుంటూరు జిల్లా పొన్నూరు నియోజకవర్గం మామిళ్లపల్లెలో కాపు సామాజికవర్గానికి చెందిన రైతుల పరామర్శకు వెళ్తున్న వైసీపీ నేతలు జోగి రమేష్, జూపూడి ప్రభాకర్, వరికూటి అశోక్‌బాబు, పీట నాగ మోహన్ కృష్ణ, అంబటి మురళి తదితర నాయకులు, కార్యకర్తలపై పోలీసుల దాడి అత్యంత హేయమని అన్నారుశాంతియుతంగా నిరసన తెలియజేయడానికి వెళితే చంద్రబాబుకు బీపీ ఎందుకు వస్తోంది ? అంత ఫ్రస్టేషన్ ఎందుకు చూపిస్తున్నారని ప్రశ్నించారు. తెలుగు రాష్ట్రాల్లో ప్రముఖ జర్నలిస్టు, మాజీ ఎమ్మెల్సీ, నిత్యం ప్రజా గొంతుకై నిలిచే ప్రొ. నాగేశ్వర్ గారిపై దగ్గరుండి కేసులు పెట్టించడం దారుణం కాదా? అని అన్నారు.మొక్కజొన్న కనీస ధర రూ.2,400 అయితే ఈ ఏడాది రూ.1,400– రూ.1 ,600లు కూడా రాలేదని పేర్కొన్నారు. తీవ్రంగా నష్టపోతున్న నేపథ్యంలో గ్రామంలో కొంతమంది కాపు సామాజిక వర్గానికి చెందిన రైతులు తమ మొక్కజొన్న పంటను, తమకు సంబంధించిన రైతు గోడౌన్‌లో నిల్వచేసుకుంటే, పొన్నూరు ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర తన అనుచరులతో దాడులు చేయిం చారని ఆరోపించారు. ఆ రైతులపై అన్యాయంగా ఎస్సీ, ఎస్టీ కేసులు పెట్టించారని వెల్లడించారు.ప్రతిపక్షం గొంతు నొక్కి, పోలీసులను రాజకీయ ఆయుధంగా వాడుకుంటూ ఎంతకాలం పాలిస్తారని అన్నారు. ప్రభుత్వ అక్రమాలు, అణచివేతలు, కక్షసా ధింపులపై తమ పోరాటం ఆగదని,ప్రజల పక్షాన వైఎస్సార్ కాం( గెస్ ఎప్పటికీ గళం విప్పుతూ జగన్ స్పష్టం చేశారు.

# ఆరోగ్యంగా ఉండాలా?
## మన పూర్వీకులు చెప్పిన ఈ సూత్రాలు పాటిస్తే సరి!

**ఆకలిగా లేనప్పుడు తినడం విషంతో సమానం అని చెప్పిన ఆయుర్వేదం**

**సరైన నిద్ర సగం రోగాలను నయం చేస్తుందని వెల్లడించిన పురాతన సూత్రం**

**ఏ ఆహారమైనా, ఏ పనైనా అతిగా చేయడం అనర్ధదాయకమని హెచ్చరిక**

**శరీరానికే కాదు, మనసుకు కూడా స్నానం మేలు చేస్తుందన్న ఆయుర్వేద విజ్ఞానం**

**ఆందోళన అనారోగ్యాన్ని పెంచడమే కాకుండా వృద్ధాప్యాన్ని వేగవంతం చేస్తుంది**



ఆధునిక వైద్య శాస్త్రం అద్భుతమైన ప్రగతి సాధించిన ఈ రోజుల్లోనూ జీవనశైలి వ్యాధులు మానవాళిని పట్టి పీడిస్తున్నాయి. అధిక రక్తపోటు, మధుమేహం, స్థూలకాయం వంటి సమస్యలతో సతమతమవుతున్న వారి సంఖ్య రోజురోజుకూ పెరుగుతోంది. అయితే, వేల సంవత్సరాల క్రితమే మన పూర్వీకులు సంపూర్ణ ఆరోగ్యానికి, దీర్ఘాయుష్షుకు అవసరమైన సూత్రాలను మనకు అందించారు.

**ఆహార నియమాలు, జీర్ణవ్యవస్థ ఆరోగ్యం**

ఆయుర్వేదంలో ఆహారానికి అత్యంత ప్రాధాన్యత ఉంది. "అజీర్ణే భోజనం విషమ్" అనే సూత్రం ప్రకారం, ముందు తిన్న ఆహారం పూర్తిగా జీర్ణం కాకుండా మళ్లీ తినడం విషంతో సమానం. నిజమైన ఆకలి వేసినప్పుడే తినాలని ఇది స్పష్టంగా చెబుతోంది. అలాగే, "అజవత్ చర్వణం కుర్యాత్" అంటే, మేకలాగా ఆహారాన్ని బాగా నమిలి తినాలని అర్థం. దీనివల్ల లాలాజలంతోనే సగం జీర్ణక్రియ పూర్తవుతుంది. పొట్టను సగం ఘనపదార్థాలతో, పావు వంతు నీటితో నింపి, మిగిలిన పావు వంతు ఖాళీగా ఉంచాలని ("జఠరం పూరయేదర్ధం అన్నైహి") ఆయుర్వేదం సూచిస్తుంది. భోజనం చేసిన వెంటనే కూర్చోకుండా కనీసం అరగంట నడవడం ("భుక్త్వోపవిశతస్తంద్రా") జీర్ణక్రియకు ఎంతో మేలు చేస్తుంది.

**మానసిక ప్రశాంతత, జీవనశైలి**

"అర్ధరోగహరి నిద్రా" అనే సూత్రం ప్రకారం, సరైన నిద్ర సగం రోగాలను దూరం చేస్తుంది. నేటి ఆధునిక శాస్త్రవేత్తలు సైతం ఈ విషయాన్ని బలపరుస్తున్నారు. మానసిక ఆందోళన అనారోగ్యాన్ని తీవ్రతరం చేయడమే కాకుండా, వృద్ధాప్యాన్ని వేగవంతం చేస్తుందని ("చింతా జరాణాం మనుష్యాణాం") హెచ్చరిస్తోంది. స్నానం కేవలం శరీరాన్నే కాదు, మనసును కూడా ప్రశాంతపరుస్తుందని ("స్నానం నామ మనఃప్రసాధనకరం"), చెడు కలలను దూరం చేస్తుందని ఆయుర్వేదం చెబుతోంది. ఏ విషయంలోనైనా అతి చేయకూడదని, మధ్యే మార్గాన్ని అనుసరించాలని ("అతి సర్వత్ర వర్జయేత్") సూచిస్తుంది.

ఈ పురాతన సూత్రాలు కేవలం చిట్కాలు కావు, అవి ఒక సంపూర్ణ జీవన విధానాన్ని సూచిస్తాయి. వెల్లుల్లి విరిగిన ఎముకలను సైతం అతుకుతుందని, పెసరపప్పు అత్యంత శ్రేష్ఠమైనదని, ప్రతి ఆకుకూరలోనూ ఔషధ గుణాలు ఉంటాయని మన పూర్వీకులు ఎప్పుడో చెప్పారు. మన శరీరం చెప్పే సంకేతాలను వింటూ, మితమైన ఆహారం, వ్యాయామం, సరైన నిద్ర, ప్రశాంతమైన మనసుతో జీవిస్తే.. ఆధునిక వ్యాధులను సులభంగా జయించవచ్చని ఈ సూత్రాలు స్పష్టం చేస్తున్నాయి.


## ‘విధిలేని పరిస్థితుల్లోనే వైఎస్ రాజారెడ్డి హత్య’.. 1962లోనే రౌడీ షీట్.. బీటెక్ రవి సంచలన వ్యాఖ్యలు



**అమరావతి, మే 24:** వైఎస్ కుటుంబాన్ని ఉద్దేశించి టీడీపీ నేత బీటెక్ రవి కీలక వ్యాఖ్యలు చేశారు. వైఎస్ ం జారెడ్డిపై.. 1962లోనే రౌడీషీట్ ఓపెన్ అయి ందని తెలిపారు. అంతేకాకుండా వైఎస్ రా జారెడ్డి భార్య.. 1968లో పులివెందులలో వార్డు మెంబర్‌గా పోటీ చేసి ఓడిపోయారని గుర్తు చేశారు. ఓటమి అనేది వైఎస్ కుటుంబంలో అప్పుడే ప్రారంభమైందని బీటెక్ రవి తెలిపారు. వైఎస్ కుటుంబం చేసిన అరాచకాలను మర్చిపోయి ఇవాళ జగన్ నీతులు చెబుతున్నారని బీటెక్ రవి మండిపడ్డారు. తెలుగుదేశం పార్టీ నేత, మాజీ ఎమ్మెల్సీ బీటెక్ రవి చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు సంచనలంగా మారాయి. విధిలేని పరిస్థితుల్లోనే వైఎస్ రాజారెడ్డి హత్య జరిగిందని వెల్లడించారు. ఇక వైఎస్ రాజారెడ్డిపై.. 1962లోనే రౌడీషీట్ నమోదు చేసినట్లు గుర్తు చేశారు. వైఎస్ రా జారెడ్డి భార్య జయమ్మ 1968లో పులివెందుల పంచాయతీ ఎన్నికల్లో వార్డు మెంబర్‌గా పోటీ చేసి కృష్ణమూర్తి చేతిలో ఓటమి పాలయ్యారని తెలిపారు. వైఎస్ కుటుంబంలో ఓటమి చరిత్ర అప్పుడే మొదల ైందని బీటెక్ రవి తేల్చి చెప్పారు. తాజాగా మం ళగిరిలోని ఏర్పాటు చేసిన టీడీపీ ఆఫీసులో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో బీటెక్ రవి సంచలన ఆరోపణలు చేశారు. 1962లోనే పులివెందుల పోలీస్ స్టేషన్‌లో వైఎస్ రాజారెడ్డి పేరుతో రౌడీ షీట్ ఉందని బీటెక్ రవి తెలిపారు. వైఎస్ రాజారెడ్డిని నమ్మి డబ్బులు పెట్టుబడి పెట్టిన వెంకట నరసయ్యను అతి కిరాతకంగా హత్య చేశారని పేర్కొన్నారు. పెట్టుబడి లేకుండా బిజినెస్ చేసేందుకు సహ రించిన వ్యక్తిని చంపేస్తారా అని ప్రశ్నించారు.

# “మంత్రి అనుచరుల నుంచి ప్రాణహాని ఉంది”.. టీడీపీ నేత సంచలన ఆరోపణలు

**అనంతపురం జిల్లా:** ఉమ్మడి అనంతపురం జిల్లా కూటమి నేతల్లో విభేదాలు వెలుగుచూశాయి. మంత్రి సత్యకు మార్ అనుచరుల నుంచి తనకు ప్రాణహాని ఉందంటూ ధర్మవరం టీడీపీ నేత అంజన్ రెడ్డి ఆరోపించటం ఇప్పుడు కలకలం రేపుతోంది. అనంతపురం ప్రెస్ క్లబ్‌లో మీడియా సమావేశం నిర్వహించిన ఆయన సత్యకుమార్ అనుచరులు తనపై దాడి చేశారని.. తప్పుడు కేసులు పెట్టి వేధిస్తున్నారని ఆరోపిం చారు. వారి నుంచి తనకు ప్రాణహాని ఉందంటూ సంచలన ఆరోపణలు చేశారు. ఏపీలోని కూటమి పార్టీల మధ్య అప్పుడప్పుడూ లుకలుకలు వెలుగు చూస్తున్న సంగతి తెలిసిందే. మూడు పార్టీల మధ్య సమన్వయానికి కూటమి పార్టీల అధిష్టానాలు చర్యలు తీసుకుంటున్నప్పటికీ.. కొన్నిచోట్ల క్షేత్రస్థాయిలో వాటి ఫలితాలు కనిపించలేదు. దీంతో అసంతృప్త జ్వాలలు అప్పుడప్పుడు భగ్గుమంటున్నాయి. తాజాగా ఉమ్మడి అనంతపురం జిల్లాలో కూటమి నేతల మధ్య విభేదాలు వెలుగుచూశాయి. అవి ఎంతవరకూ వెళ్లాయంటే మం త్రి అనుచరులు తనను చంపాలని చూస్తున్నారంటూ టీడీపీ నేత ప్రెస్ మీట్ పెట్టి మరీ ఆరోపించటం స్థానికంగా కలకలం రేపుతోంది. దీనికి సంబంధించిన వివరాల్లోకి వెళ్తే..ధర్మవరం నియోజకవర్గానికి చెందిన టీడీపీ నేత, హైకోర్టు లాయర్ అంజన్ రెడ్డి ఆదివారం అనంతపురం ప్రెస్ క్లబ్‌లో విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ధర్మవరం ఎమ్మెల్యే, ఏపీ ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ అనుచరుల మీద సంచలన ఆరోపణలు చేశారు. మంత్రి సత్యకుమార్ యాదవ్ అనుచరులు ధర్మవరంలో రౌడీయిజం చేస్తున్నారని అంజన్ రెడ్డి ఆరోపించారు. ఎన్నికల సమయంలో అనుకూలంగా పనిచేయలేదంటూ మంత్రి అనుచరులు తనపై దాడి చేశారని ఆరోపించారు. తప్పుడు కేసులతో ఇబ్బందులు పెడుతున్నారని.. మంత్రి సత్యకుమార్ అనుచరుల నుంచి తనకు ప్రాణహాని ఉందని అంజన్ రెడ్డి ఆరోపించారు. ఈ ఆరోపణలు అనంత రాజకీయాల్లో హాట్ టాపిక్‌గా మారాయి.మరోవైపు గత ఎన్నికల



సమయంలో ధర్మవరం నియోజకవర్గం నుంచి పరిటాల శ్రీరామ్ టీడీపీ నుంచి పోటీ చేద్దామని భావించారు. అందుకోసం గ్రౌండ్ వర్క్ కూడా పూర్తి చేసుకున్నారు. అయితే ఊహించని విధంగా ధర్మవరం సీటు పొత్తులో భాగంగా బీజేపీ దక్కించుకుంది. బీజేపీ అభ్యర్థిగా పోటీ చేసిన సత్యకుమార్ యాదవ్.. వైసీపీ సిట్టింగ్ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డి మీద విజయం సాధించారు. ఎన్నికలకు మూడు నెలల ముందు ధర్మవరంలో అడుగుపెట్టిన సత్యకుమార్ యాదవ్.. సిట్టింగ్ ఎమ్మెల్యేకే షాకివ్వడం సంచలనం రేపింది. అయితే కూటమి అభ్యర్థి గెలిచినప్పటికీ.. అప్పుడప్పుడూ ధర్మవరం టీడీపీ, బీజేపీ వర్గాల మధ్య విభేదాలు వెలుగుచూస్తున్నాయి. ఈ క్రమంలోనే అంజన్ రెడ్డి ఏకంగా మంత్రిపై ఆరోపణలు చేయటం రాజకీయంగా సంతరించుకుంది.


## వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో వైసీపీకి ఒక్క సీటూ రాదు.. మాజీ సీఎం జగన్‌పై ఏపీ మంత్రి నారాయణ ఫైర్



**అమరావతి, మే 24:** వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత జగన్ లక్ష్యంగా మంత్రి పీ నారాయణ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. రాష్ట్రంలో రక్తచరిత్ర ఎవ రిదో ఆంధ్రప్రదేశ్ ప్రజలందరికీ బాగా తెలు సని, జగన్ అండ్ కో ఎన్ని అసత్యాలు మాట్లాడినా జనం నమ్మే పరిస్థితిలో లేరని మండి పడ్డారు. వైఎస్ కుటుంబం, వైసీపీ రక్తచరిత్ర ప్రజలకు తెలుసు కాబట్టే... గత అసెంబ్లీ ఎన్నికల్లో ఆ పార్టీని కేవలం 11 సీట్లకే పరి మితం చేశారని, వచ్చే ఎన్నికల్లో వారికి సున్నా సీట్లు రావడం ఖాయమని వ్యాఖ్యానించారు. ఆదివారం నెల్లూరు జిల్లాలో నారాయణ పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ఈ వ్యాఖ్యలు చేశారు. గత వైసీపీ హయాంలో సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలకు కేటాయించిన నిధులను ఎందుకు వినియోగించలేదో జగన్ సమాధానం చెప్పాలని మంత్రి నారాయణ డిమాండ్ చేశారు. చివరకు కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన స్వచ్ఛ భారత్ నిధులను కూడా జగన్ సర్కార్ దారి మళ్లించిందని ఆగ్రహం వ్యక్తంచేశారు. విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ నేతృత్వంలో కూటమి ప్రభుత్వం అత్యంత పారదర్శకంగా డీఎస్సీ పరీక్షలను నిర్వహించి, ఎలాంటి అవినీతి లేకుండా స్పష్టంచేశారు.

## రిజిస్టర్‌లో పుట్టిన తేదీ మార్చి 5 ఏళ్లకుపైగా సర్వీసులో.. ఆ తప్పుతో దొరికిపోయిన

**పల్నాడు జిల్లా :** పల్నాడు జిల్లాలో ఓ ఉద్యోగిని చేసిన నిర్వాకం తాజాగా వెలుగులోకి వచ్చింది. సర్వీస్ రిజిస్ట్రర్‌లో పుట్టినతేదీ ఫోర్జరీ చేసిన ఉద్యోగిని.. ఇంక్రిమెంట్ కోసం దరఖాస్తు చేసి దొరికిపోయారు. పుట్టినతేదీ మార్చిన ఉద్యోగిని ఐదేళ్లకుపైగా సర్వీసులో కొనసాగారు. అయితే ఆ ఉద్యోగిని తప్పును గుర్తించిన అధికారులు ఆమెతో నిర్బంధ పదవీ విరమణ చేయించారు. ఇంక్రిమెంట్లు, డీఏల రూపంలో పొందిన నగదు. వేతనం రూపంలో పొందిన మొత్తాన్ని రికవరీ చేసే పనిలో ఉన్నారు.
అత్యాశ మనిషిని ఎంతకైనా దిగజారుస్తుంది. దురాశతో లభించే లబ్ధి తాత్కాలికం. చేసిన పని నలుగురికీ తెలిసినప్పుడు.. సమాజం నుంచి ఛీత్కారం ఎదురుకావటంతో పాటుగా అప్పటి నుంచి సంపాదించుకున్న మంచిపేరును దూరం చేస్తుంది. పల్నాడు జిల్లాలో ఇదే తరహా ఘటన జరిగింది. సర్వీస్ రిజిస్ట్రర్‌లో పుట్టిన తేదీ మార్చిన ఉద్యోగిని.. ఆ తర్వాత అనుకోకుండా పట్టుబడి ప్రస్తుతం ఫలితాన్ని అనుభవిస్తున్నారు. పుట్టిన తేదీ మార్చి పొందిన అదనపు ప్రయోజనాలను రికవరీ చేసే పనిలో అధికారులు ఉన్నారు.దీనికి సంబంధించిన పూర్తి వివరాల్లోకి వెళ్తే.. కోటిరత్నం అనే మహిళ పల్నాడు జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారి కార్యాలయంలో ఆఫీస్ సబార్డినేట్ పనిచేస్తున్నారు. అయితే సర్వీస్ రిజిస్ట్రర్‌లో పుట్టినరోజు మార్చారనే అభియోగాలపై కోటిరత్నంను అధికారులు నిర్బంధ ఉద్యోగ విరమణ చేయించారు. కోటిరత్నం జులై పదో తేదీ, 2000 సంవత్సరంలో సర్వీసులో చేరారు. అయితే ఆ సమయంలో ధ్రువీకరణ పత్రంలో పుట్టిన తేదీ వివరాలు సమర్పించారు కోటిరత్నం. తాను సంవత్సరం 1961, జులై 1న పుట్టినట్లు అందులో నమోదు చేశారు. ఈ లెక్కన కోటిరత్నానికి 2021, జులై 31వ తేదీకి 60 ఏళ్లు పూర్తవుతాయి. దీంతో ఉద్యోగ విరమణ చేయాలి.అయితే సర్వీస్ రిజిస్ట్రర్?లో పుట్టిన తేదీని 1969గా మార్చి కోటిరత్నం ఇప్పటివరకూ విధుల్లో కొనసాగారు. అయితే ఇటీవల 24 సంవత్సరాల ఇంక్రిమెంటు కోసం ఆమె దరఖాస్తు చేసినపుడు అధికారులు అసలు విషయం గుర్తించారు. ఈ విషయంపై విచారణ




జరిపిన ఉన్నతాధికారులు రికార్డులు పరిశీలించి.. ఆమె ఫోర్జరీ చేసినట్లు గుర్తించారు. అనంతరం కోటిరత్నాన్ని సర్వీసు నుంచి తొలగించాలని పైఅధికారులకు సిఫార్సు చేశారు. దీంతో కోటిరత్నాన్ని మే 19న నిర్బంధ ఉద్యోగ విరమణ చేయించారు.
ఇప్పుడు ఏం జరగనుంది..కోటిరత్నం ఫోర్జరీ విషయం వెలుగులోకి రావటంతో అధికారులు స్పందించారు. ఆమె ప్రభుత్వం నుంచి రిటైర్మెంట్ బెనిఫిట్స్ పొందాలంటే.. ఇప్పటివరకూ జీతంగా అందిన నగదును తిరిగి చెల్లించాలని స్పష్టం చేశారు. అలాగే పుట్టినరోజు మార్చి ఐదేళ్లకు పైగా సర్వీస్‌లో కొనసాగడంతో కోటిరత్నం ఈ కాలంలో జీతంతో పాటు డీఏలు, ఇంక్రిమెంట్లు పొందారు. ఈ వివరాలను సేకరించే పనిలో అధికారులు ఉన్నారు.

# ర్యాపిడో డ్రైవర్లే ఇక టూరిస్ట్ గైడ్స్.. ప్రభుత్వం సరికొత్త ఆలోచన

**అమరావతి, మే 24:** పర్యాటక రంగాన్ని మరింత బలోపేతం చేసేందుకు ఏపీ ప్రభుత్వం సరికొత్త ఆలో చనలు చేస్తోంది. ఇందులో భాగంగా డ్రైవర్ కమ్ టూరిస్ట్ గైడ్ ప్రాజెక్టు ప్రారంభించారు. విశాఖపట్నంలో ఈ సేవలు మొదలయ్యాయి. ర్యాపిడో డ్రైవర్లే ఇక టూరిస్టు గైడ్‌లుగా పనిచేసేలా ఏపీ టూరిజం అథారిటీ, ర్యాపిడో సంస్థ మధ్య ఒప్పందం కుదిరింది. ఇందులో భాగంగా తొలివిడతలో 350 మంది ర్యాపిడో డ్రైవర్లకు ట్రైనింగ్ ఇవ్వగా.. ఆదివారం నుంచి వారు రంగంలోకి దిగారు.ర్యాపిడో డ్రైవర్లే టూరిస్టు గైడ్స్‌రాష్ట్రంలో పర్యాటక రంగం అభివృద్ధి కోసం ఏపీ ప్రభుత్వం అనేక సరికొత్త ఆలోచనలు చేస్తోంది. సుదీర్ఘ తీర ప్రాంతం, చారిత్రక ప్రదేశాలు ఎన్నో ఏపీలో ఉన్నాయి. ఇక విశాఖ గురించి చెప్పాల్సిన పనిలేదు. ఆధ్యాత్మికం మొదలుకొని చారిత్రక, వారసత్వ సంపద వరకూ ఎన్నో అద్భుతమైన ప్రదేశాలకు విశాఖ ఆలవాలం. అలాంటి విశాఖపట్నంలో టూరిజాన్ని మరింత విస్తృత పరిచేందుకు ఏపీ టూరిజం సరికొత్త ఆలోచనలు చేస్తోంది. అందులో భాగంగా ర్యాపిడో సంస్థతో ఏపీ పర్యాటక శాఖ కీలక ఒప్పందం కుదుర్చుకుంది. విశాఖలో టూరిజాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు ఏపీ టూరిజం అథారిటీ ర్యాపిడో సంస్థతో ఒప్పందం కుదుర్చుకుంది.ఈ ఒప్పందం ప్రకారం విశాఖపట్నంలోని ర్యాపిడో డ్రైవర్లు .. ఇకపై ప్రయాణికులను గమ్యస్థానాలకు చేర్చటంతో పాటుగా.. వారికి టూరిస్ట్ గైడ్‌లుగా ఉపయోగపడనున్నారు. దీని ద్వారా విశాఖ అందాలను చూసేందుకు వచ్చే పర్యాటకులకు ఇబ్బందులు తప్పుతాయని.. వెళ్లాల్సిన చోటుకు సరైన సమయానికి వెళ్లటంతో పాటుగా ఆ ప్రాంత వివరాలను కూడా తెలుసుకునే అవకాశం ఉంటుందని అధికారులు చెప్తున్నారు. ఇందులో భాగంగా విశాఖపట్నంలోని పర్యాటక ప్రాంతాలు, వాటి చరిత్ర, విశేషాల గురించి ర్యాపిడో సిబ్బందికి ట్రైనింగ్ ఇవ్వనున్నారు. దీంతో విశాఖ అందాలు, నేపథ్యాన్ని పర్యాటకులకు ఇబ్బంది లేకుండా వివరించగలుగుతారని అధికారులు చెప్తున్నారు. మొత్తంగా తాజా ఒప్పందంతో




ర్యాపిడో డ్రైవర్లు.. ‘డ్రైవర్ కమ్ గైడ్లు’గా మారనున్నారు,
ఇక ఇందుకోసం తొలివిడతలో 350 మందికి ట్రైనింగ్ ఇచ్చారు. వీరంతా తమ శిక్షణ పూర్తి చేసుకుని ఆదివారం నుంచి ఈ కొత్త ప్రాజెక్టు కోసం రంగంలోకి దిగారు. ఈ ర్యాపిడో కమ్ టూరిస్ట్ గైడ్ ఆలోచన విశాఖపట్నంలో విజయవంతమైన నేపథ్యంలో.. భవిష్యత్తులో విజయవాడ, తిరుపతి వంటి ప్రధాన నగరాలకు కూడా విస్తరించాలని ఏపీ టూరిజం అథారిటీ భావిస్తోంది. డ్రైవర్ కమ్ టూరిస్ట్ గైడ్ ఆలోచన ద్వారా పర్యాటకులకు వినూత్న అనుభూతి కలుగుతుందని అధికారులు చెప్తున్నారు. ఫలితంగా విశాఖలో పర్యాటకం మరింత అభివృద్ధి చెందుతుందని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

# టీటీడీకి రూ.20 లక్షలు విరాళం



**తిరుమల :** అనాథ రక్షకుడు, ఆపద్బాంధవుడు కొలువుదీరిన తిరుమల వేంకటేశ్వరస్వామికి దాతల విరాళాలుకొనసాగుతున్నాయి. గుంటూరుకు చెందిన మాదాల శేషగిరిరావు అనే భక్తుడు ఆదివారం టీటీడీ వేంకటేశ్వర అన్నప్రసాదం ( ట్రస్టుకు రూ.10,01,116 విరాళంగా అందించారు.అదేవిధంగా అదే జిల్లాకు చెందిన వడ్లమూడి మిత్రేష్ అనే భక్తుడు శ్రీ వేంకటేశ్వర ప్రాణదాన ట్రస్టుకు రూ.10,01,111 విరాళంగా అందించారు.ఈ మేరకు దాతలు శ్రీవారి ఆలయంలోని రంగనాయకుల మండపంలో ఆలయ డిప్యూటీ ఈవోశ్రీ లోకనాథంకు విరాళం డీడీలను అందజేశారు. ఈ కార్యక్రమంలో టీటీడీ బోర్డు సభ్యులు నన్నపనేని సదాశివరావు పాల్గొన్నారు.

## అత్యవసరం అయితేనే ఇళ్ల నుంచి బయటకు రండి: విపత్తు నిర్వహణ సంస్థ



**అమరావతి, మే 24:** రాష్ట్రంలో గత వారం రోజులుగా ఎండలు తీవ్రరూపం దాల్చాయి. మరో మూడు రోజులపాటు రాష్ట్రంలో ఈ తరహా ఎండల తీవ్రత ఉంటుందని ఆంధ్రప్రదేశ్ విపత్తు నిర్వహణ సంస్థ హెచ్చరించింది. దీంతో అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు సూచించింది. అత్యవసరం అయితే తప్ప ఉదయం 11.00 నుంచి సాయంత్రం 4.00 గంటల మధ్య ఇళ్ల నుంచి బయటకు రావొద్దని ప్రజలకు స్పష్టం చేసింది. వడగాల్పుల తీవ్రత అత్యధికంగా ఉందని.. దాంతో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ప్రజలకు ఏపీ విపత్తు నిర్వహణ సంస్థ స్పష్టం చేసింది. ఈ రోజు వివిధ ప్రాంతాల్లో ఎండల తీవ్రతను వివరించింది. తూర్పుగోదావరి జిల్లాలోని చిట్యాలలో 48.3 డిగ్రీలు, పల్నాడు జిల్లా పిడుగురాళ్లలో 48.1 డిగ్రీలు, పశ్చిమగోదావరి జిల్లా తణుకులో 48.1 డిగ్రీలు, ఏలూరు జిల్లా కుక్కునూరు, పోలవరం జిల్లా కూనవరంలో 47.3 డిగ్రీలు, కృష్ణా జిల్లా నందివాడలో 47.1 డిగ్రీలు ఉష్ణోగ్రతలు నమోదయ్యాయని వివరించింది. రాష్ట్రంలోని 17 జిల్లాల్లో 174 మండలాల్లో ఉష్ణోగ్రతలు 44 డిగ్రీలు దాటాయని విపత్తు నిర్వహణ సంస్థ వెల్లడించింది.

## తిరుమల శ్రీవారి దర్శనాల్లో సరికొత్త రికార్డు.. ఒక్కరోజే దాదాపు లక్ష మంది దర్శనాలు

**తిరుమల:** తిరుమల శ్రీవారి దర్శనాల్లో సరికొత్త రికార్డు నమోదైంది. శుక్రవారం ఒక్కరోజే దాదాపు లక్ష మంది భక్తులు.. స్వామివారిని దర్శిం చుకు న్నారు. అయితే తెల్లవారుజామున నిర్వహించే శ్రీవారి అభిషేక సమయంలోనూ భక్తుల క్యూలైన్ అనుమతించడంతో అదనంగా భక్తులకు దర్శన సమయం లభించింది. ఇక ఆ ఒక్కరోజే ఏకంగా 17 గంటలకు పైగా శ్రీవారి దర్శనాలు కొనసాగినట్లు టీటీడీ వర్గాలు వెల్లడించాయి. భక్తుల రద్దీకి తగ్గట్లు టీటీడీ ఏర్పాట్లు చేస్తోంది.
కలియుగ ప్రత్యక్ష దైవమైన తిరుమల వేంకటేశ్వర స్వామిని దర్శించుకునేందుకు భక్తులు తిరుమల కొండకు పోటెత్తుతున్నారు. ప్రస్తుతం వేసవి సెలవులు కావడంతో శ్రీవారి దర్శనం కోసం.. నిత్యం లక్ష మందికి పైగా వస్తున్నారు. ఈ నేపథ్యంలోనే రికార్డు స్థాయిలో శ్రీవారి దర్శనాలు జరుగుతున్నాయి. శుక్రవారం ఒక్కరోజే ఏకంగా 94,758 మందికి స్వామివారి దర్శనం జరిగినట్లు తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) అధికారులు వెల్లడించారు.అయితే సాధారణంగా శుక్రవారం రోజున స్వామి వారికి పూజా కైంకర్యాలు ఎక్కువగా ఉంటాయి. దీంతో భక్తులకు స్వామివారు దర్శనం ఇచ్చే సమయం తక్కువగా ఉంటుంది. అయినప్పటికి కూడా శుక్రవారం రోజున అత్యధిక మంది దర్శించుకోవడం గమనార్హం. భక్తుల రద్దీని దృష్టిలో పెట్టుకుని.. టీటీడీ అధికారులు.. శుక్రవారం రోజున ఉదయం నిర్వహించే శ్రీవారి అభిషేక సేవ సమయంలో కూడా సామాన్య భక్తులను దర్శనానికి అనుమతించారు.అభిషేకం సమయంలో క్యూలైన్ నిలిపివేయకపోవడంతో.. అదనంగా మరో 5850 మంది భక్తులు శ్రీవారిని దర్శించుకున్నట్లు టీటీడీ వర్గాలు వెల్లడించాయి. దీంతో శుక్రవారం రోజున మొత్తంగా సర్వదర్శనానికి 17 గంటలకుపైగా సమయాన్ని అధికారులు కేటాయించారు. భక్తుల రద్దీ అధికం కావడంతో.. క్యూలైన్లలోకి రావద్దు అంటూ తిరుమల కొండపై అధికారులు



కాస్త భక్తులను కట్టడి చేసే ప్రయత్నాలు చేస్తున్నారు. ఇక శ్రీవారిని దర్శించుకునేందుకు సర్వదర్శనం ద్వారా 24 గంటల సమయం పడుతున్నట్లు తెలుస్తోంది.ఇక తిరుమలలో భక్తుల రద్దీని పర్యవేక్షించేందుకు టీటీడీ అధికారులు.. ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్ టెక్నాలజీని వినియోగిస్తున్నారు. నడక మార్గాల ద్వారా కొండకు చేరుకునే వారితో పాటు.. బస్సులు, ఇతర ప్రైవేటు వాహనాల ద్వారా ఘాట్ రోడ్డుల్లో వస్తున్న వారిని.. కంపార్ట్‌మెంట్లలోకి ప్రవేశిస్తున్న వారి సంఖ్యను ఎప్పటికప్పుడు అధికారులు కమాండ్ కంట్రోల్ సెంటర్‌తో అంచనా వేస్తున్నారు. ఇక ఈ మే నెలలో ఒక్కరోజులో గమనార్హం.

# మళ్లీ పెరిగిన పెట్రోల్, డీజిల్ ధరలు..

**అమరావతి, మే 24:** దేశంలో ఇంధన ధరలు మూడోసారి పెరిగాయి. ఎనిమిది రోజుల వ్యవధిలో ఆయి ల్ సంస్థలు మూడుసార్లు పెట్రోల్, డీజిల్ రేట్లను పెంచాయి. నాలుగు రోజులకు ఓసారి పెంచుతున్న చమురు సంస్థలు.. ఈసారి మే 27న పెట్రోల్ రేట్లు పెంచేందుకు సిద్ధమ య్యాయనే విశ్లేషణలు వినిపిస్తున్నాయి. శనివారం నాటి పెంపుతో ఏపీలో పెట్రోల్ రూ.115, డీజిల్ 103కు చేరింది. సీఎం చంద్రబాబు నాయుడు సొంత నియోజకవర్గం కుప్పంలో అత్యధికంగా ఉండటం గమనార్హం.దేశవ్యాప్తంగా పెట్రోల్, డీజిల్ ధరలు మరోసారి పెరిగాయి. ప్రభుత్వ రంగ చమురు సంస్థలు ఇంధన ధరలను మూడోసారి పెంచాయి. పశ్చిమాసియా యుద్ధ పరిస్థితుల నేపథ్యంలో గత కొన్నిరోజులుగా చమురు సంస్థలు.. ఇంధన ధరలను



పెంచుతున్నాయి. చాలాకాలం పాటు స్థిరంగా ఉన్న పెట్రోల్, డీజిల్ ధరలను మే 15వ తేదీ తొలిసారిగా పెంచారు. మే 19, మే 23న మరో రెండు సార్లు రేట్లు పెంచిన ఆయిల్ కంపెనీలు.. నాలుగు రోజులకు ఒకసారి ఇంధన ధరలను పెంచుతున్నాయి. ఈ క్రమంలోనే మే 27వ తేదీ మరోసారి పెట్రోవాత తప్పదా అనే వార్తలు, విశ్లేషణలు వస్తున్నాయి.మరోవైపు మే 23వ తేదీన లీటరు పెట్రోల్‌పై 87, లీటర్ డీజిల్‌పై 91 పైసల చొప్పున చమురు సంస్థలు పెంచాయి. దీంతో మొత్తం 8 రోజుల గ్యాప్‌లో ప్రజలపై రూ.5 వరకు భారం పడింది. మరోవైపు పెట్రోల్, డీజిల్ రేట్ల విషయానికి వస్తే దేశంలోనే అత్యధిక రేట్లు ఏపీలో ఉన్న సంగతి తెలిసిందే. దీనిపై ప్రతిపక్ష వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పోరాటాలు, నిరసన కార్యక్రమాలు చేస్తోంది. వ్యాట్ తగ్గించి ప్రజలకు ఉపశమనం కలిగించాలని డిమాండ్ చేస్తోంది. శనివారం నాటి పెంపుతో ఏపీలో లీటర్ పెట్రోల్ 114 నుంచి రూ.115ల మధ్య, డీజిల్ 102 నుంచి 103 వరకూ చేరింది. ఈ విషయంలో సీఎం చంద్రబాబు నాయుడు సొంత నియోజకవర్గం కుప్పం టాప్‌లో ఉండటం గమనార్హం.
తాజా పెంపుతో కుప్పంలో లీటర్ పెట్రోల్ రూ.115.53, డీజిల్ రూ.103.28కి చేరింది. కుప్పంతో పాటుగా శ్రీకాకుళం జిల్లా కంచిలి, పల్నాడు జిల్లా మాచర్లలో ఇంధన రేట్లు అత్యధికంగా ఉన్నాయి. ఏపీలోని ప్రముఖ నగరాల విషయానికి వస్తే విజయవాడలో లీటర్ పెట్రోల్ 114.72 గాను, డీజిల్లూ రూ. 102.43 లుగా ఉంది. తిరుపతిలో పెట్రోల్ రూ.115, డీజిల్ రూ.102.65గా ఉంది. పెట్రోల్, డీజిల్ ధరలతో పాటుగా సీఎన్జీ రేట్లను కూడా పెంచారు. కిలోకు ఒక రూపాయి చొప్పున పెంచటంతో 3 విడతల్లో కిలోకు రూ.4 పెరిగింది. విజయవాడలో కిలో సీఎన్జీ రేటు రూ.101గా ఉంది.పెట్రోల్ రేట్ల పెంపుపై విపక్ష కాంగ్రెస్ పార్టీ మండిపడుతోంది. కేంద్రం విడతల వారీగా ప్రజలను వాయిస్తోందని కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే విమర్శించారు. వాయిదా పద్ధతిలో రేట్లు పెంచటం ద్వారా జనంలో ఆగ్రహం రాకుండా వస్తున్నాయి.

## బైండోవర్ ఉల్లంఘించిన నిందితుడి అరెస్ట్.. జైలుకు తరలింపు: డీఎస్పీ



**గుడివాడ, మే 24:** కృష్ణాజిల్లాలో బైండోవర్ ఉల్లంఘించిన స్థానిక వాంబే కాలనీకి చెందిన గొల్లపల్లి పోతురాజును అరెస్ట్ చేసి జైలుకు తరలించామని గుడివాడ పట్టణ డీఎస్పీ పి. శ్రీనివాస్ వెల్లడించారు. ఆదివారం గుడివాడలో డీఎస్పీ శ్రీనివాస్ విలేకర్లతో మాట్లాడుతూ.. సెక్షన్ 129(ఇ) బీఎన్ఎస్ఎస్ ప్రకారం ఏడాది పాటు బైండోవర్‌లో అతడు ఉన్నారన్నారు. మే 15న మళ్లీ నేరానికి పాల్పడటంతో అతడిపై క్రైమ్ నం.132/2025 కింద కేసు నమోదు చేశామన్నారు. ష్యూరిటీ కింద రూ.2 లక్షల నగదు కట్టలేనని పోతురాజు సమాధానం ఇచ్చారని చెప్పారు.ఈ నేపథ్యంలో తహసీల్దార్ డిటెన్షన్ ఉత్తర్వులతో పోతు రాజును వన్ టౌన్ సీఐ కొండపల్లి శ్రీనివాస్ అరెస్ట్ చేశారని వివరించారు. గుడివాడ సబ్ డివిజన్‌లో 444 మందిపై బైండోవర్ కేసులు ఉన్నాయని పేర్కొన్నారు. బైండోవర్‌లో ఉన్నవారు నేరాలు చేస్తే జరిమానా, డిటెన్షన్, జైలు శిక్ష తప్పదని డీఎస్పీ శ్రీనివాస్ హెచ్చరించారు. కృష్ణా జిల్లాలో పోతురాజు తొలిసారి బైండోవర్ ఉల్లంఘించిన నిందితుడిని డీఎస్పీ వివరించారు.

# వారణాసి... హైదరాబాదులో మహేష్ బాబుపై పాట చిత్రీకరణ!

సూపర్ స్టార్ మహేశ్ బాబు, దర్శకధీరుడు ఎస్.ఎస్. రాజమౌళి కాంబినేషన్‌లో వస్తున్న వారణాసి చిత్రంపై ఓ ఆసక్తికర అప్‌డేట్ వచ్చింది. ప్రస్తుతం ఈ సినిమాకు సంబంధించిన కీలకమైన పాటను హైదరాబాద్‌లోని కాటేదాన్‌లో వేసిన ఓ భారీ సెట్‌లో చిత్రీకరిస్తున్నారు. ఇది కేవలం ఓ సాధారణ డ్యాన్స్ నంబర్ కాదని, కథను ముందుకు నడిపించే ముఖ్యమైన పాట అని తెలుస్తోంది.

ఈ గ్లోబల్ యాక్షన్ అడ్వెంచర్ థ్రిల్లర్ షూటింగ్‌ను ఈ ఏడాది ఆగస్టు నెలాఖరు నాటికి పూర్తి చేయాలని రాజమౌళి లక్ష్యంగా పెట్టుకున్నారు. ఇప్పటికే ఈ సినిమాకు సంబంధించిన పలు ప్రధాన షెడ్యూల్స్‌ను పూర్తి చేశారు. ఇటీవల హైదరాబాద్‌లో నీటి కొరత కారణంగా, ముందుగా ప్లాన్ చేసుకున్న ఓ అండర్‌వాటర్ సీక్వెన్స్‌ను కూడా విజయవంతంగా చిత్రీకరించారు.

ఈ సినిమాలో ప్రియాంకా చోప్రా మందాకిని పాత్ర పోషిస్తున్నారు. ఈ చిత్రంలో మహేశ్ బాబు 'రుద్ర' అనే సాహస యాత్రికుడిగా కనిపించనుండగా, ఓ ప్రత్యేక ఘట్టంలో శ్రీరాముడి పాత్రలోనూ కనిపిస్తారని ప్రచారం జరుగుతోంది. విలన్‌గా పృథ్వీరాజ్ సుకుమారన్ 'కుంభ' పాత్రలో నటిస్తున్నారు.

ఈ భారీ చిత్రాన్ని 2027 ఏప్రిల్ 7న విడుదల చేసేందుకు నిర్మాతలు సన్నాహాలు చేస్తున్నారు. అయితే, ఈ షూటింగ్ వివరాలపై చిత్ర బృందం నుంచి అధికారిక ప్రకటన ఇంకా రావాల్సి ఉంది.




# పరిశ్రమను కాపాడుకోవాల్సిన పరిస్థితి వచ్చింది: బాలకృష్ణ

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర చలనచిత్ర, టెలివిజన్, నాటక అభివృద్ధి సంస్థ కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమంలో హిందూపురం ఎమ్మెల్యే, నటుడు నందమూరి బాలకృష్ణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఏపీని తెలుగు చిత్ర పరిశ్రమకు ఒక ప్రధాన కేంద్రంగా మార్చేందుకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. 1975లో ఉమ్మడి రాష్ట్రంలో ప్రారంభమైన ఫిల్మ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్, విభజన తర్వాత 2017లో ఏపీలో ప్రత్యేకంగా ఏర్పాటయిందని గుర్తుచేస్తూ.. ఇది ఇండస్ట్రీ అభివృద్ధికి ఒక కొత్త అధ్యాయమని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రి కందుల దుర్గేష్‌లతో కలిసి తామంతా టాలీవుడ్ పురోగతి కోసం కృషి చేస్తున్నట్లు వెల్లడించారు.



తెలుగు సినిమాలకు వస్తున్న మొత్తం కలెక్షన్లలో సుమారు 70 శాతం ఆదాయం ఒక్క ఆంధ్రప్రదేశ్ నుంచే వస్తోందని బాలకృష్ణ ఈ సందర్భంగా తెలిపారు. ఏపీలో అద్భుతమైన సహజ సిద్ధమైన లొకేషన్లు ఉన్నాయని, తాను నటించిన 'అఖండ' సినిమా షూటింగ్‌ను కూడా రంపచోడవరంలోనే జరిపినట్లు ప్రస్తావించారు. "నేను చేసినన్ని సినిమాలు ఏపీలో బహుశా మరెవ్వరూ చేసి ఉండరు" అని చెప్పారు. షూటింగ్‌ల కోసం సింగిల్ విండో అనుమతుల విధానాన్ని తీసుకురావాల్సిన అవసరం ఉందన్నారు. ఇందుకు సంబంధించిన సమగ్ర కార్యాచరణ ప్రణాళికను త్వరలోనే ప్రకటిస్తామని చెప్పారు.

ప్రస్తుతం పరిశ్రమ ఎదుర్కొంటున్న సంక్షోభంపై బాలకృష్ణ ఆందోళన వ్యక్తం చేశారు. గతంలో టెక్నాలజీ లేనప్పుడే సినిమాలు త్వరగా పూర్తయ్యేవని, ఇప్పుడు సాంకేతికత పెరిగినప్పటికీ నిర్మాణంలో ఆలస్యం జరుగుతోందన్నారు. షూటింగ్‌లు తగ్గిపోవడంతో అనేక సినీ యూనియన్లు పనులు లేక ఇబ్బందులు పడుతున్నాయని, చాలామంది పంపిణీదారులు థియేటర్లకు తాళాలు వేసుకునే దారుణమైన పరిస్థితులు వచ్చాయని ఆవేదన వ్యక్తం చేశారు. "ఒకప్పుడు సినిమా ఎలా ఉండాలో ఆలోచించేవాళ్లం, కానీ ఇప్పుడు పరిశ్రమను బ్రతికించాల్సిన పరిస్థితి వచ్చింది" అని వ్యాఖ్యానించారు. నిర్మాతలు ఎక్కువ సినిమాలు తీసి థియేటర్లను బ్రతికించాలని పిలుపునిచ్చారు.





# బుమ్రాకు క్షమాపణలు చెప్పిన హీరో రామ్ చరణ్

హీరో రామ్ చరణ్ తన కొత్త సినిమా ప్రమోషన్స్‌లో భాగంగా భోపాల్‌లో నిర్వహించిన ఒక లైవ్ కాన్సర్ట్‌లో పాల్గొన్నారు. అయితే, ఈ కార్యక్రమంలో భారత స్టార్ క్రికెటర్ జస్‌ప్రీత్ బుమ్రాను పొరపాటున ఫుట్‌బాల్ ఆటగాడిగా పేర్కొనడంతో ఆయన నెటిజన్ల ట్రోలింగ్‌కు గురయ్యారు. ఈ పొరపాటుపై సోషల్ మీడియాలో తీవ్ర విమర్శలు రావడంతో, రామ్ చరణ్ వెంటనే స్పందించారు. తన అధికారిక 'ఎక్స్' (ట్విట్టర్) ఖాతా ద్వారా బుమ్రాకు క్షమాపణలు తెలిపారు. తనకు బుమ్రా ఆట అంటే ఎంతో అభిమానమని, దేశం కోసం ఆయన సాధించిన విజయాలు ఎప్పటికీ గర్వకారణమని ఈ సందర్భంగా రామ్ చరణ్ పేర్కొన్నారు.

### 'పెద్ది' ఈవెంట్‌లో జాన్వీ కపూర్ మెరుపులు..

# రాయల్ లుక్‌లో అదరగొట్టిన బ్యూటీ

గ్లోబల్ స్టార్ రామ్ చరణ్, జాన్వీ కపూర్ జంటగా నటిస్తున్న పాన్ ఇండియా చిత్రం 'పెద్ది' ప్రమోషన్లు వేగం పుంజుకున్నాయి. మధ్యప్రదేశ్‌లోని భోపాల్‌లో శనివారం రాత్రి ఈ చిత్ర మ్యూజిక్ లాంఛ్ ఈవెంట్‌ను చిత్రబృందం ఘనంగా నిర్వహించింది. ఈ కార్యక్రమానికి హీరో రామ్ చరణ్, దర్శకుడు బుచ్చిబాబు సానాతో పాటు హాజరైన కథానాయిక జాన్వీ కపూర్, తన అద్భుతమైన ఫ్యాషన్‌తో అందరి దృష్టిని ఆకర్షించారు. ముఖ్యంగా ఆమె ధరించిన లెహెంగా, ఈ సీజన్‌లో పెళ్లి చేసుకోబోయే వధువులకు ఒక అద్భుతమైన ఎంపికగా నిలుస్తుందని ఫ్యాషన్ వర్గాలు ప్రశంసిస్తున్నాయి. ఈ వేడుక కోసం జాన్వీ కపూర్, ప్రముఖ ఫ్యాషన్ డిజైనర్ అనామికా ఖన్నా రూపొందించిన ముదురు వంగ పువ్వు రంగు (డీప్ పర్పుల్) లెహెంగా సెట్‌లో రాజకుమారిలా మెరిసిపోయారు. స్టైలిస్ట్ మేగన్ కాన్సెసియో పర్యవేక్షణలో, సంప్రదాయ భారతీయ హస్తకళను ఆధునిక డిజైన్‌తో మిళితం చేసి, ఒక 'ఆధునిక భారతీయ యువరాణి' రూపాన్ని ఆవిష్కరించారు. ఈ లెహెంగా సెట్‌లోని క్రాప్డ్ బ్లౌజ్ జాన్వీ అందాన్ని మరింత పెంచింది. రౌండ్ నెక్‌లైన్, హాఫ్ స్లీవ్స్‌తో ఉన్న ఈ బ్లౌజ్‌పై సున్నితమైన సీక్విన్‌లు, క్లిష్టమైన జరీ ఎంబ్రాయిడరీ, చిన్న తెల్లని పూసలతో చేసిన అలంకరణ అద్భుతంగా ఉంది. ఈ డిజైన్ ఆమె మిడ్‌రిఫ్‌ను హైలైట్ చేస్తూ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. దీనికి జతగా, అదే రంగులో ఉన్న హై-వెయిస్టెడ్ ఏ-లైన్ లెహెంగా స్కర్ట్‌పై సంప్రదాయ గోల్డ్ జరీ వర్క్ చూపరులను కట్టిపడేసింది. ఇక, ఒక భుజంపై పిన్ చేసి, నడుము వద్దకు అందంగా చుట్టిన పల్చటి షిఫాన్ దుపట్టా ఆమె లుక్‌కు సంపూర్ణతను తెచ్చిపెట్టింది.



# దేశానికి క్యారెక్టర్ ఉన్న యువత అవసరం.. ?

### ఎడ్యుకేషన్ పూరి వ్యాఖ్యలు వైరల్

ప్రముఖ దర్శకుడు పూరీ జగన్నాథ్ ఫ్యూచర్ ఎడ్యుకేషన్ పేరుతో విడుదల చేసిన ఆడియోలో ప్రస్తుత విద్యా వ్యవస్థపై చేసిన వ్యాఖ్యలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ప్రస్తుతం ఉన్న మోడ్రన్ స్కూల్స్ పిల్లలకు సరైన దిశలో నాలెడ్జ్ అందించడం లేదని ఆయన అభిప్రాయపడ్డారు. విద్యార్థులు మార్కులు సాధించడానికి, పరీక్షల వరకు విద్యను పరిమితం చేస్తున్నారని ఆయన అన్నారు. కానీ జీవితం అనేది కేవలం మార్కులతో ముందుకు సాగదని, వ్యక్తిత్వం, క్రమశిక్షణ, బాధ్యత వంటి లక్షణాలు మనిషిని బలంగా నిలబెడతాయని పేర్కొన్నారు. "మన దేశానికి ఇప్పుడు అవసరమైనది కేవలం బుక్ నాలెడ్జ్ కాదు. క్యారెక్టర్ ఉన్న యువత అవసరం. చిన్నప్పటి నుంచే పిల్లల్లో క్రమశిక్షణ, నిజాయితీ, బాధ్యతను పెంచాలి" అని పూరీ తెలిపారు.



# 'సేవ్ ది టైగర్స్' సీజన్-3 వచ్చేస్తోంది. . ఈసారి మూడింతల నవ్వులతో

తెలుగు ప్రేక్షకులను ఎంతగానో అలరించిన వెబ్‌సిరీస్‌లలో 'సేవ్ ది టైగర్స్' ఒకటి. ఇప్పటివరకూ వచ్చిన రెండు సీజన్లు గ్రాండ్ సక్సెస్ అయ్యాయి. ముగ్గురు జంటల చుట్టు సాగే ఈ సిరీస్ ఫ్యామిలీ ఆడియన్స్‌కి బాగా కనెక్ట్ అయింది. ప్రియదర్శి-సుజాత, కృష్ణ చైతన్య-దేవియాని శర్మ, అభినవ్ గోమటం-పావని గంగిరెడ్డిలు ఈ సిరీస్‌లో ప్రధాన పాత్రలు పోషించారు. ఇప్పుడు ఈ సిరీస్ మూడో సీజన్ వచ్చేందుకు సిద్ధమవుతోంది. దీనికి మహి వి రాఘవ్, ప్రదీప్ అద్వైతం షో రన్నర్స్. ఈ సీజన్‌లో మరిన్ని ఆసక్తికర ట్విస్టులు, కొత్త పాత్రలతో అలరించేందుకు సన్నద్ధమవుతోంది. ఈ సీజన్‌లో వెన్నల కిషోర్ కూడా కీలక పాత్రలో కనిపించనున్నాడు. దీంతో ఈ సీజన్‌లో నవ్వులు మూడింతలు ఉంటాయని తెలుస్తోంది. తాజాగా 'సేవ్ ది టైగర్స్ సీజన్ 3'కి సంబంధించిన పోస్టర్‌ని విడుదల చేశారు. ఈ పోస్టర్ చూస్తుంటే కథలో కాస్మిక్ ట్విస్ట్ ఉండబోతుందని తెలుస్తోంది. త్వరలోనే ఈ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ మూడో సీజన్ జియో హాట్‌స్టార్‌లో స్ట్రీమింగ్ కానుంది.




printed and published by B.Nagendra on behalf of m/s bojja publications # 14-73, Nelliveedhi, Nandyal District, Nadyal printed at Shop No:26, Sri Nidhi Tiffen Centere Opp, Srinivasa Complex, Nandyal (Dist) AP. pin-code - 518501. EDITOR: BOJJANAGENDRA, RNI No: RNI No:/2023/87888 Phone No: +91 99488 14188, Email id: prajarepublic144@gmail.com